Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL 9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 125, పేజీలు - 08
బుధవారం, జూలై 26, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# వనమాపై అనర్హత వేటు



**- తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కొత్తగూడెం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పై అనర్హత వేటు పడింది. తెలంగాణ హైకోర్టు ఈ మేరకు సంచలన తీర్పును వెల్లడించింది. కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఎన్నిక చెల్లదంటూ తీర్పు ఇచ్చిన హైకోర్టు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే వనమాకు షాక్ ఇచ్చింది. 2018 ఎన్నికలలో వనమా వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికల బరిలోకి దిగి 4,139 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. వనమా వెంకటేశ్వరరావు పై అప్పుడు ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన జలగం వెంకట్రావు పోటీ చేశారు. వనమా వెంకటేశ్వరరావు కు 81 వేల 118 ఓట్లు రాగా, జలగం వెంకట్రావుకు 76,719 ఓట్లు పడ్డాయి. ఇక రెండో స్థానంలో ఉన్న జలగం వెంకట్రావు వనమా ఎన్నిక చెల్లదని, ఆయన ఎన్నికల అఫిడవిట్ లో అవకతవకలు ఉన్నాయని 2019లో హైకోర్టును ఆశ్రయించారు. 2018 కొత్తగూడెం అసెంబ్లీ స్థానానికి పోటీ చేసిన సమయంలో సిట్టింగ్ ఎమ్మెల్యే తన నామినేషన్ పత్రాలతో పాటు ఫారం 26 లో తప్పుడు అఫిడవిట్ దాఖలు చేశారని జలగం వెంకటరావు తన

6లో ▶

# ఇలాంటి విపక్షం నెవ్వర్ బిఫోర్

**- విపక్ష కూటమిపై మరోసారి ప్రధాని విమర్శలు**
**- ఓ లక్ష్యమంటూ లేదని విరుచుకుపడ్డ మోదీ**
**- ఇండియా పేరు వాటిలోనూ ఉందని ఎద్దేవా**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** విపక్షాలపై ప్రధాని నరేంద్ర మోదీ విరుచుకుపడ్డారు. మంగళవారం నిర్వహించిన బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో విపక్ష పార్టీలపై ప్రధాని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించినట్టు విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. 'ఒక లక్ష్యమంటూ లేని ముందుకెళ్లే విపక్షాలను నేను ఇంతవరకు చూడలేదు. పేరులో ఇండియా ఉంటే సరిపోదు ఈస్ట్ ఇండియా కంపెనీతో పాటు ఇండియన్ ముజాహిదీన్ పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా వంటి వాటి పేర్లలో కూడా ఇండియా ఉంది' అంటూ ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు చేసినట్టు బీజేపీ నేత రవిశంకర్ ప్రసాద్ వెల్లడించారు. బెంగళూరులో గతవారం జరిగిన విపక్షాల భేటీపై కూడా మోదీ విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. 'ఇండియా' పేరుతో తమను తాము పొగుడుకుంటున్నారు. భారత జాతీయ కాంగ్రెస్. ఈస్ట్ ఇండియా కంపెనీ ఇండియన్ ముజాహిదీన్. పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా ఇందులో కూడా ఇండియా ఉంది ఇండియా అనే పేరును పెట్టుకున్నంత మాత్రాన ఏమీ ఒరిగిపోదు

6లో ▶

# విజయవంతంగా 5వ కక్ష్యలోకి చంద్రయాన్ - 3


**- చివరి దశకు అడుగు దూరంలో**



6లో ▶

# ఈసారి ఇంకో సున్నా పెరిగింది

**- హైదరాబాద్ భూముల రేట్లపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు**
**- హైదరాబాద్‌లో ఎకరం అమ్మితే ఏపీలో 100 ఎకరాలు కొనొచ్చని వ్యాఖ్య**
**- గతంలోనూ తెలంగాణ భూములపై ఇలాంటి వ్యాఖ్యలే చేసిన బాబు**



అమరావతి (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ భూముల రేట్లపై టీపీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు పెంచేశారు. ఈసారి ఇంకో సున్నా పెంచేశారు. తెలంగాణలో ఒక్క ఎకరం అమ్మితే ఆంధ్రప్రదేశ్‌లో పది ఎకరాలు కొనొచ్చని గతంలోనూ కీలక వ్యాఖ్యలు చేసిన చంద్రబాబు ఇప్పుడు హైదరాబాద్‌లో ఒక ఎకరా అమ్మితే ఆంధ్ర ప్రదేశ్‌లో 100 ఎకరాలు కొనే పరిస్థితి వచ్చిందన్నారు. ఇప్పటికే ఈ వ్యాఖ్యలు రెండు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ దుమారం రేపగా మరోసారి చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేయటం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రంలో అభివృద్ధి జరిగితే, ఇరిగేషన్ పెరిగితే, ఇండస్ట్రీలు వస్తే, రోడ్లు వేస్తే భూముల విలువ పెరుగుతుందని చెప్పుకొచ్చారు. ఒకప్పుడు ఆంధ్రాలో ఒక ఎకరం అమ్మి హైదరాబాద్‌లో 4 ఎకరాలు కొనే వారని మరి ఇప్పుడు హైదరాబాద్‌లో

6లో ▶

## ఆరోగ్యం బాగున్నన్ని రోజులే..

# కొంచెం కిందామీదైన అంతే

**- సీఎం కేసీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు**
**- దారి చూపించి పోతామన్న గులాబీబాస్**
**- యువ నేతలను ఉద్దేశించి కేసీఆర్ స్టేట్‌మెంట్స్**



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** సీఎం కేసీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు తనకు 69 ఏళ్లని, ఫిబ్రవరి వస్తే 70 ఏళ్లు వస్తాయని పేర్కొన్నారు. తాము కేవలం తోవ, దారి చూపించి పోతామని తెలంగాణ భవిష్యత్తు అంతా యువతదేనని చెప్పుకొచ్చారు. పాలించుకునేది మీరే నడిపించుకునేది మీరే అంటూ యువ నాయకులను ఉద్దేశించి కేసీఆర్ చెప్పుకొచ్చారు. ఎవ్వరూ కూడా వెయ్యి ఏళ్లు బతకరని.. ఆరోగ్యం బాగున్నని రోజులు పని చేస్తామని కొంచెం అటూ ఇటూ అయితే అంతేనంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రగతిభవన్‌లో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కుంభం

6లో ▶

# శ్రీనివాస్ గౌడ్‌కు చుక్కెదురు

**- మంత్రి పిటిషన్‌ను కొట్టేసిన హైకోర్టు**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు హైకోర్టులో వ్యతిరేక తీర్పు వచ్చింది. తన ఎన్నికల చెల్లదంటూ దాఖలైన పిటిషన్ నుకొట్టి వేయాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎన్నికల అఫిడవిట్ లో తప్పుడు ధ్రువ పత్రాలు సమర్పించారని శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్యే, మంత్రిగా కొనసాగే అర్హత లేదని పిటిషన్ దాఖలయింది. మహబూబ్ నగర్ ఓటర్ రాఘవేంద్ర రాజు ఈ పిటిషన్ దాఖలు చేశారు.

6లో ▶

## కారుణ్య నియామక ఉద్యోగులకు

# జగన్ గుడ్ న్యూస్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు పొందిన ఉద్యోగులకు సీఎం వైఎస్ జగన్ గుడ్ న్యూస్ చెప్పారు. వారు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఓ సమస్య నుంచి వారికి ఊరటనిచ్చారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కారుణ్య నియామకాల ఉద్యోగులు శాశ్వత ఉద్యోగులుగా నియమించేందుకు అడ్డంకులు తొలగిపోయినట్లయింది. ప్రభుత్వ ఉత్తర్వులపై ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఛైర్మన్ కాకర్ల వెంకట్రామిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సర్వీస్ రూల్స్ ప్రకారం కారుణ్య నియామకం కింద టైపిస్ట్/ స్టెనోగ్రాఫర్ గా ఉద్యోగం పొందిన ఉద్యోగులు తెలుగు/ ఇంగ్లిష్ టైప్ రైటింగ్ టెస్ట్ పాస్ అయితేనే వారి సర్వీసు రెగ్యులర్ చేసేవారు. టైపింగ్ కి ప్రాధాన్యత లేకపోవడంతో అది నేర్పే వాళ్ళు లేక ఆ పరీక్ష పాస్ కాలేక చాలా మంది ఉద్యోగులు సంవత్సరాల తరబడి రెగ్యులర్ కాక పీఆర్సీ అమలు కాక చాలా తక్కువ జీతంతో ఇబ్బందులు పడుతున్నారు.

6లో ▶

# ఉచిత విద్యుత్ మా పేటెంట్

**- తెలంగాణలో కాంగ్రెస్ సరికొత్త స్ట్రాటజీ**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అసెంబ్లీ ఎన్నికల ఏడాదిలోకి ప్రవేశించింది తెలంగాణ. దీనికి సంబంధించిన వేడి రాజుకుంటోంది. కొత్త ప్రభుత్వం ఏర్పడటానికి ఇక ఎంతో సమయం లేదు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఎన్నికల సమర శంఖారావాన్ని పూరిస్తోంది. వచ్చే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ అధికారంలోకి వచ్చేలా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను రూపొందించుకుంటోంది. బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయాన్ని నిలువరించడానికి సర్వశక్తులను ఒడ్డుతోంది. దూకుడుగా వ్యవహరిస్తోంది. బీఆర్ఎస్ చేస్తోన్న దాడిని తిప్పికొట్టేలా కీలక నిర్ణయాలను తీసుకుంటోంది. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాలను అరికట్టడానికి.. 60 సంవత్సరాల్లో తెలంగాణలో సాధించిన ప్రగతిని ప్రజలకు తెలియజేయడానికి

6లో ▶

## టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా

# మార్చడమే అభివృద్ధా.?

**- బంగారు తెలంగాణను అప్పుల పాలుచేశారు**
**- స్కాములతో నిధులు స్వాహా చేశారు**
**- సీఎం కేసీఆర్‌పై షర్మిల ఫైర్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్‌పై వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బంగారు తెలంగాణను అప్పుల తెలంగాణ చేశారని విమర్శించారు. స్కాములతో నిధులన్నీ స్వాహా చేశారని ఆక్షేపించారు. అధికార బీఆర్ఎస్‌కు ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని ఆ రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు. "రాష్ట్రం పేరిట అప్పులు చేసి దొర పప్పు కూడు తింటూ ప్రజలకు చిప్ప చేతిలో పెడుతున్నడు. బంగారు తునకలాంటి ధనిక రాష్ట్రాన్ని.. తన ధన దాహానికి బలి చేసి.. అప్పు పుట్టనిదే. ఉన్న భూములు అమ్మనిదే రాష్ట్రం ముందుకు పోలేని దీనస్థితికి తెచ్చిండు. 5 లక్షల కోట్లు అప్పులు తెచ్చినా రాష్ట్ర ఖజానాలో చిల్లిగవ్వ లేకపాయే. స్కాములతో నిధులన్ని స్వాహా చేసి స్కీములను "కాం" చేశారు.

6లో ▶

## విభజన సాయం కింద ఏపీకి

# రూ. 21,154 కోట్లు

**- కడప స్టీల్ ప్లాంట్ సాధ్యం కదన్న కేంద్రం**

- విభజన అంశాలపై ప్రశ్నలు అడిగిన టీడీపీ ఎంపీలు రామ్మోహన్, కేశినేని
- లిఖితపూర్వక సమాధానం ఇచ్చిన కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి
- విభజన సమస్యలు రాష్ట్రాలే పరిష్కరించుకోవాలని సూచన
- కేంద్రం మధ్యవర్తిగానే వ్యవహరిస్తుందని స్పష్టీకరణ



6లో ▶

## పోలవరంపై ఏపీ ప్రభుత్వానికి

# తెలంగాణా లేఖ



6లో ▶

# చలో కలెక్టరేట్ 27న ముట్టడిని విజయవంతం చేద్దాం



ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో జిపి కార్మికుల 26 రోజుకు చేరుకున్న సమ్మె సందర్భంగా సిపిఐ ఎంఎల్ ప్రజా పంత నాయకులు సాయి రెడ్డి, కార్మికులను ఉద్దేశించి 27న కలెక్టరేట్ ముట్టడి విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు, జీవో నెంబర్ 51 ని రద్దు చేసి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అట్లాగే జీవో నెంబర్ 60 ప్రకారం కేటగిర్ల వారిగా వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టి హైదరాబాద్ ని కూడా ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిక జారీ చేశారు, కెసిఆర్ అందరి బాగోగులు చూసేది కేసీఆర్ అని మీ ఎమ్మెల్యేలు మంత్రులు చెప్పుకుంటున్నారు కదా మరి వీళ్ళు గత 20 రోజులుగా సమ్మె చేస్తున్న మీకు కనబడట్లేదా వినపడట్లేదా ఎవరు చెప్పడం లేదా అని అన్నారు. ఇప్పటికైనా మొండి వైఖరి వీడి కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరారు.

## లైన్ గడ్డకు పొంచి ఉన్న వరద ముప్పు



మంథని (ప్రశ్న న్యూస్) మంథని మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డుకు చెందిన లైనుగడ్డకు వర్షాల వల్ల ప్రమాదం పొంచి ఉంది. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరద నీరు ఇప్పుడిప్పుడే ఇళ్లలోకి ప్రవేశిస్తుంది. సిసి రోడ్డుపై వరద నీరు చేరడంతో లైనుగడ్డ వాసులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. 150 మంది జనాభా గల లైన్ గడ్డలో 100 మంది ఓటర్లు ఉన్నారు. 65 కుటుంబాలకు చెందిన ప్రజలు 45 ఇళ్లలో జీవిస్తున్నారు. గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు వరద నీరు ఇళ్లల్లోకి చేరడంతో యుద్ధ ప్రాతిపదికన లైనుగడ్డ ప్రజలను గంగాపురి పునరావాస కేంద్రానికి తరలించారు. ఇళ్లల్లోకి వరద నీరు చేరడంతో విలువైన వస్తువులు, నిత్యావసర సరుకులు తడిసిపోయి అపార నష్టం చవిచూశారు. మంగళవారం లైన్ గడ్డ వరద నీరు చుట్టుముట్టి ప్రమాదం పొంచి ఉన్న సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మళ్లీ భారీ వర్షం కురిస్తే వరద నీరు లైన్ గడ్డను కమ్మేసే ప్రమాదం పొంచి ఉన్నది.

## మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని చుట్టుముట్టిన వరద నీరు



మంథని (ప్రశ్న న్యూస్) గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరద నీరు పొంగిపొర్లడంతో జనిగలంతా బ్రిడ్జి నుంచి వస్తున్న నీళ్లతో మేరీ మీడియట్రిక్స్ పాఠశాల, మాతా శిశు ఆరోగ్యం కేంద్రం చుట్టూ వరద నీరు చుట్టి ముట్టి ఉన్నది. గత సంవత్సరం జూలై 8 నుంచి 14 తేదీ వరకు కురిసిన వర్షాలకు మాతా శిశు ఆరోగ్య కేంద్రం పూర్తిగా నీట మునిగింది. అలాగే మేరీ మీడియట్రిక్స్ పాఠశాల నీట మునిగి మూడు నాలుగు రోజులకు ఎడతెరిపి ఇచ్చిన అనంతరం పాఠశాల, ఆరోగ్య కేంద్రం లోని విలువైన సామాగ్రి నీళ్లలో మునిగి అక్కరకు రాకుండా పోయాయి. లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగింది. మేరీ మీడియా ట్రిక్స్ పాఠశాలను అనుకొని ఉన్న సూర్య పల్లి గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీలోని 200 కుటుంబాలు జలమయమయ్యాయి అప్పట్లో వీరిని కాకర్లపల్లి పునరావాస కేంద్రానికి తరలించారు. పొంచి ఉన్న ప్రమాదాన్ని పరిగణలోకి తీసుకొని అధికారులు ప్రజలను పాఠశాల యాజమాన్యాన్ని, మాతా శిశు ఆరోగ్య కేంద్రం సిబ్బందిని అప్రమత్తం చేయవలసిన అవసరం ఉన్నది.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) చేగుంట మార్కెట్ కమిటీ తాజా మాజీ చైర్మన్ రజనకుప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో చేగుంట మండల సీనియర్ జర్నలిస్ట్ ఈనాడు సురేందర్ అన్నగారి జన్మదిన వేడుకలు ఘనంగా ఏర్పాటు చేసిన శాలువా సన్మానం చేసి కేక్ కట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేందర్రెడ్డి,సర్పంచ్ స్వర్ణలతభాగ్యరాజ్,చేగుంట సొసైటీడైరెక్టర్ రఘురాములు, మైనార్టీ నాయకుడునదీ0, ప్రెస్ మిత్రులు వీరేశం.ఎల్లం. మండల టిఆర్ఎస్ నాయకుడు టెంట్ హౌస్ రామ్. శ్రీనివాస్ రెడ్డి. జనార్దన్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, దయాకర్ రెడ్డి, మరియు పట్టణ నాయకులు ఈ వేడుకలో తదితరులు పాల్గొన్నారు .

## వరద నీటితో పరవళ్లు తొక్కుతున్న బొక్కల వాగు



మంథని ( ప్రశ్న న్యూస్) గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు బొక్కల వాగు వద్ద నిర్మించిన చెక్ డ్యామ్ వరద నీటితో పరవళ్ళు తొక్కుతుంది. మంగళవారం మధ్యాహ్నం వర్షం కాస్త ఎడతెరిపి ఇవ్వడంతో పట్టణ ప్రజలు వరద నీటిని చూసేందుకు తండోపతండాలుగా తరలివస్తున్నారు. కలవచర్ల నుండి ప్రారంభమయ్యే బొక్కల వాగు కన్నాల ప్రాజెక్టు మీదుగా మంథని చేరుకొని దడ వంచవాగులో కలిసి చివరికి గోదావరిలో కలుస్తుంది. అయితే ఎల్లంపల్లి సుందిళ్ల గేట్లు ఎత్తడంతో గోదావరి పోర్టు కమ్మే ప్రమాదాన్ని అధికారులు నిలువరించారు. ప్రస్తుతానికి ఎలాంటి ప్రమాదం లేదని అధికారులు చెబుతున్నారు. అయినా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప బయటకు రాకూడదని హెచ్చరిస్తున్నారు.

## ప్రజలు ప్రమాద హెచ్చరికలు పాటించాలి. జిల్లా కలెక్టర్ రాజర్షి షా



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) ఇంకా మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజల అప్రమత్తంగా ఉండాలని ,ప్రమాద హెచ్చరికలు పాటించాలని మంగళవారం జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.వాతావరణ శాఖ హెచ్చరికలు దృష్టిలో ఉంచుకొని జిల్లా స్థాయి అధికారులు ,మండల స్థాయి అధికారులు సిబ్బంది హెడ్ క్వార్టర్ లో ఉండాలని జిల్లాకలెక్టర్ ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో వుండవద్దని తాత్కాలిక పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని అన్నారు .వర్షాలకు నాని ఉన్న కరెంట్ స్తంబాలను ముట్టుకోవద్ద హెచ్చరించారు.పశులను కరెంట్ స్తంభాల వద్దకు వెళ్లకుండా వాటిని కాపాడుకోవాలని తెలిపారు కాచి చాలార్చిన వేడి నీటినే త్రాగాలి అన్నారువర్ష కాలం లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పరిశుభ్ర త పాటించాలని అన్నారు . పరిసరాల్లో నీటి నిలువలు లేకుండా చూసుకోవాలి. వైద్య,మున్సిపల్, పంచాయతీ శాఖల సిబ్బంది అందుబాటు లో ఉండాలి.పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో చెత్త ను డోర్ టు డోర్ కలెక్షన్ చేయాలి,ఎప్పటికప్పుడు బ్లీచింగ్ చేయాలి. శానిటేషన్ పూర్తిస్థాయిలో జరగాలని అన్నారు.ప్రజల కొరకు అత్యవసర సేవల కోసం కార్యాలయంలో కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది తెలిపారు . కంట్రోల్ రూమ్ నెం 9391942254, సిబ్బంది 24 గంటలు అందుబాటులో. ఉంటారు .అలాగే కరెంటు సమస్యల పరిస్కారం కోసం 24 గంటలు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని కంట్రోల్ రూమ్ నెంబర్ 79016 7 7782 కు ఫోన్ చేయాలని ఎలక్ట్రికల్ సిబ్బంది అందుబాటు వుంటారు తెలిపారు. అత్యవసర సేవలకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు..

## అమ్మను నమ్ముకుంటే అన్నీ సుఖాలే వైభవంగా రేణుక మాతా అభిషేకం



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )కొల్చారం అమ్మను నమ్ముకుంటే అన్నీ సుఖాలే కలుగుతాయని రేణుకా మాతా ఆశీస్సులతో ప్రజలందరిని చల్లగా చూడాలని ముత్యం పద్మ శ్రీనివాస్, ముత్యము మానస అనిల్ కుమార్ దంపతులు మాతాను వేడుకున్నట్టు తెలిపారు.మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ద్వితీయ వార్షికోత్సవం అనంతరం 34 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ముత్యం పద్మ శ్రీనివాస్, ముత్యం మానస అనిల్ కుమార్ దంపతులు ఎల్లమ్మ అభిషేక అలంకరణ కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరిక ల మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అన్నదాన వితరణలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గణేష్ రెడ్డి, ఇంచార్జి తహసీల్దార్ కిషోర్,సర్పంచ్ ఉమ రాజగౌడ్ , ఏ ఎస్సైతారాసింగ్, ఏ పి ఓ మహిపాల్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శేఖర్, ప్రభాకర్, నాగేందర్, శ్రీధర్,అనిల్, రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, శివకుమార్ గౌడ్ ,సంఘమేశ్వర్ శ్రీనివాస్ గౌడ్, రాజిరెడ్డి, చిన్న రాములు ,సత్యనారాయణగౌడ్, యాదగౌడ్, శేఖర్, పాపగౌడ్, అంజయ్య ,శేఖర్, దశరథ, సాకేత్, అఖిల్, సతీష్, సాయి, ప్రవీణ్, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## మహిళా ఆరోగ్యం గా ఉంటేనే కుటుంబం ఆరోగ్యం ఉంటుంది

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) మంగళవారం అల్లాదుర్గ్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిసీలించారుఈసంధర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమము నిర్వహిస్తారని తెలిపారు . జిల్లా లోని పట్టణ ఆరోగ్య కేంద్రం మెదక్ , శంకరంపేట్ %ూ% , అల్లాదుర్గ్ , రేగోడు, టేక్మాల్ , రెడ్డిపల్లి , కౌడిపల్లి , శివంపేట్ , వెల్దుర్తి , మనోహరాబాద్ , శంకరంపేట్ %=% , ధర్మారం ఆరోగ్య కేంద్ర%బా% లో నిర్వహిస్తారని, తెలిపారు మహిళల ఆరోగ్య సమస్యల పై సూచనలు సలహాలు అందిస్తారని అన్నారు . స రిపడమందులు నిలువ ఉంచాలని ఆదేశించారు , ఆసుపత్రి ఆవరణలో పరిశుభ్రత పాటించాలని అన్నారు,ఆసుపత్రి లో అందుతున్న సే వాలను అడిగి తెలుసుకొన్నారు. ఈకార్య క్రమంలో డీఎం %ഭ% హెచ్ ఓ డా . బి చందు నాయక్ , వైద్య సిబంది పాల్గొన్నారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును సందర్శించిన క్వాలిటీ



వాజేడు (ప్రశ్న న్యూస్ ) వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జిల్లా క్వాలిటీ టీం సందర్శించడం జరిగింది.వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ నాణ్యత ప్రమాణాల గూర్చి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ అలం అప్పయ్య డిస్టిక్ క్వాలిటీ మేనేజర్ డాక్టర్ భాను ప్రకాష్, సరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య జాతీయ నాణ్యత ప్రమాణాల ప్రకారం ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరు డిపార్ట్మెంట్లలో ఎయిట్ కార్నర్స్ లో ప్రోటోకాల్ ప్రకారం ఆరోగ్య కేంద్రాన్ని నడపాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు ఏఎన్ఎమ్స్ సూపర్వైజర్స్ మెడికల్ ఆఫీసర్స్ ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ మంకిడి వెంకటేశ్వర్రావు వాజేడు వైద్య అధికారులు కొమరం మహేందర్ డాక్టర్ మధుకర్ పాల్గొనడం జరిగింది.

## మణిపూర్ సీఎం వెంటనే రాజీనామా చేయాలి

**- సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం**



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) సీపీఎం, సిపిఐ వామపక్షాల రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా మంగళవారం సిపిఎం, సిపిఐ బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రగతి నగర్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద బీజేపీ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.వెంకటరామయ్య, మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్‌లు పాల్గొని ప్రసంగించారు. మణిపూర్‌లో జరుగుతున్న హింసాత్మక ఘటనలు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయని, కుకీ తెగకు చెందిన ఇద్దరు ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక లైంగిక దాడికి పాల్పడి హత్య చేసిన ఘటన సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. దీనిని ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలని, అక్కడి ప్రజలకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. మణిపూర్ జనాభాలో 54 శాతానికి పైగా ఉన్న మైతి తెగలు కుకీ, నాగ గిరిజన తెగల మధ్య బిజెపి తన రాజకీయ లబ్ధి కోసం చిచ్చు పెడుతుందని, గిరిజన చట్టాలను అతిక్రమించి మైతిలను గిరిజనులుగా మార్చేందుకు ఒడిగట్టిందన్నారు. ఇలాంటి హింసాత్మక ఘటనలకు కేంద్ర ప్రభుత్వం, మణిపూర్ రాష్ట్ర బిజెపి ప్రభుత్వాలు పూర్తి బాధ్యత వహించి, సీఎం రాజీనామా చేయాలని, అదేవిధంగా దోషులను వెంటనే శిక్షించి, బాధితులకు న్యాయం చేసి, అక్కడ శాంతియుత వాతావరణం నెలకొల్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఎం.చంద్రశేఖర్, ఎన్.బాలపీరు, వెంకటరాజ్యం, మల్లిఖార్జున్, స్వామి, మార్ఫ్, సిపిఐ మండల నాయకులు అశి యాదయ్య, కె. మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద అంచుల్లో స్రావ్య స్వాతిక అపిల్ అపార్ట్మెంట్

**- అపార్ట్మెంట్ సమస్యలను పరిష్కరిస్తాం**

**ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల లోని స్రావ్య స్వాతిక అపార్ట్మెంట్, ఆపిల్ అపార్ట్మెంట్ ను ఆనుకోని చేపట్టిన భారీ బహుళ అంతస్తుల సెల్లార్ నిర్మాణం వలన ప్రహరీ గోడ కూలిపోగా విషయం తెలిసిన వెంటనే కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, జి హెచ్ ఎం సి అధికారులతో కలిసి హుటాహుటిన అర్థరాత్రి సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి, అపార్ట్మెంట్ వాసులకు భరోసా కలిపించి సహాయక చర్యలలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ సెల్లార్ పూడిక తీత వలన అపార్ట్మెంట్ వాసులకు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు అని, విషయం తెలియగానే ,కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు పర్యటించడం జరిగినది అని, సెల్లార్ తీసిన బిల్డర్ తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలని, అన్ని విధాలుగా చర్యలు తీసుకోవాలని, బారికేడ్లు ఇసుక బస్తాలు వేసి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ప్రజలకు అపార్ట్మెంట్ వాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయాలని బిల్డర్ కి ఆదేశాలు ఇవ్వడం జరిగినది వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని అన్ని రక్షణ చర్యలు, బారి కేడ్లు చేపట్టాలని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు, వర్షాకాలంలో సెల్లార్లు తీయకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగినది , కాలనీ వాసులు ధైర్యంగా ఉండలని, అధైర్యపడకూడదని మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు. చిన్న పిల్లలు, పెద్దలు , కాలనీ వాసులు అటు వైపు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ,స్వీయ రక్షణ చర్యలు పాటించాలని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సి అధికారులు ఈ ఈ శ్రీనివాస్,ఎ ఈ సునీల్ అపార్ట్మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# మహానగరాలకు ఏమైంది

ఎటు చూసినా కాలువలు, వాటి మీదుగా పడవల్లో సాగే వ్యాపారం.. చూడ్డానికి చాలా ఆహ్లాదకరంగా అనిపించే వాతావరణం ఇటలీలోని వెనీస్ నగరానికి సొంతం. భారత్‌లోని అనేక నగరాలు ఇప్పుడు వెనీస్‌తో పోటీపడుతున్నాయి. చిన్నపాటి వర్షానికే రహదారులు కాలువల్లా మారిపోతున్నాయి. కాకపోతే వెనీస్‌లో కాలువలే మార్గాలుగా ఉంటాయి కాబట్టి నీటిలో నడిచే పడవలు, మరబోట్లను వినియోగిస్తుంటారు. భారత నగరాల్లో వర్షం పడ్డప్పుడు మాత్రమే కాలువల్లా మారతాయి కాబట్టి పడవల వినియోగం లేదు. కార్లు, ఇతర వాహనాలే పడవల మాదిరిగా మారిపోయి వర్షపు నీటి వరద ప్రవాహంలో కొట్టుకుపోతుంటాయి. ఇన్నాళ్లూ సరైన పట్టణ ప్రణాళిక (అర్బన్ ప్లానింగ్) లేని మెట్రో నగరాల్లో మాత్రమే ఈ పరిస్థితి ఉందనుకుంటే.. తాజాగా గుజరాత్ జునాగఢ్‌లో సంభవించిన వరద బీభత్సం దేశంలోని ద్వితీయ శ్రేణి నగరాలు కూడా ఇందుకు మినహాయింపు కాదని చెబుతోంది. అసలు వర్షం నగరాల పాలిట శాపంగా ఎందుకు మారుతోంది? గతంలో ఎప్పుడూ లేని రీతిలో అతి తక్కువ వ్యవధిలో అత్యధిక వర్షపాతాన్ని అందజేస్తున్న వాతావరణ పరిస్థితులే కారణమంటూ ప్రకృతిపైకే నింద నెట్టేస్తే సరిపోతుందా?ముంబై, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు.. చివరకు వర్షాలు అంతగా ఉండని దేశ రాజధాని న్యూఢిల్లీ సైతం వరదలో మునిగి తేలుతోంది. గత రెండున్నర దశాబ్దాల్లో ముంబై (2020), చెన్నై (2018), హైదరాబాద్ (2000 మరియు 2020), బెంగళూరు (2017), సూరత్ (2006), కోల్‌కతా (2007), పూణే (2019) మొదలైన అన్ని మెట్రో నగరాలు భారీ వర్షాల కారణంగా నీట మునిగాయి. కేవలం మెట్రో నగరాలే కాదు, దేశంలోని పట్టణ ప్రాంతాలన్నీ గట్టి వర్షం పడితే నీట ముంపునకు గురవుతున్నాయి. పట్టణ వరదలు పూర్తిగా మానవ తప్పిదాలని, సమర్ధవంతమైన వర్షపు నీటి నిర్వహణ, ప్రణాళికతో వరదలను నివారించవచ్చని మనం మర్చిపోయినట్టు కనిపిస్తోంది. దేశ రాజధాని నగరంలో ప్రవహించే యమునా నది ఇప్పటికీ ప్రమాదకర స్థాయికి మించి ప్రవహిస్తోంది. అందులో కలిసే హిండన్ ఉపనది కూడా వరదతో ఉరకలెత్తుతోంది. యమునా నది చరిత్రలోనే ఎప్పుడూ లేనంత గరిష్ట ఎత్తుకు వరద ప్రవాహం చేరుకుంది. ఇప్పటి వరకు 1978లో నమోదైన 207.49 మీటర్లే ఆల్ టైమ్ హై రికార్డ్ అనుకుంటే, తాజాగా సంభవించిన వరద గరిష్టంగా 208.66 మీటర్ల ఎత్తుకు చేరుకుంది. దాంతో ఎర్రకోట, మహాత్మ గాంధీ సమాధి ఉన్న రాజ్‌ఘాట్, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు కల్గిన ఐటీవో ప్రాంతం సహా అనేక ప్రాంతాలు వరదలో మునిగిపోయాయి.ఈ రుతుపవనాల సీజన్‌లో ఉత్తర, పశ్చిమ భారతదేశం అంతటా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. రుతుపవనాలకు ఉత్ప్రేరకంగా ఉత్తరాది రాష్ట్రాల్లో పశ్చిమదిశ గాలులు తోడవుతుండగా, దక్షిణాదిన ఉన్న భారత ద్వీపకల్పంలో ఆవర్తనాలు, అల్పపీడనాలు తోడవుతున్నాయి. ఫలితంగా కుండపోత వర్షాలతో తక్కువ సమయంలో భారీ వర్షపాతం నమోదవుతోంది. ఉత్తరాదిన ఉత్తర్ ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, హర్యానా, రాజస్థాన్, జమ్మూ మొదలైన రాష్ట్రాల్లో వరద పరిస్థితులు ఏర్పడ్డాయి. వందల కోట్ల రూపాయలు విలువ చేసే ఆస్తులు జలసమాధి అయ్యాయి. ప్రభుత్వ గణాంకాల ప్రకారమే ఈ సీజన్ వరదల్లో 100 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు.ప్రకృతి వైపరీత్యాల వంటి పరిస్థితులు ఏర్పడి భారీ వర్షాలు కురిసినప్పుడు వరద పోటెత్తడం సహజమే. అయితే దేశంలోని పట్టణ ప్రాంతాల్లో సంభవించే వరదలకు కేవలం వైపరీత్యాలు మాత్రమే కారణం కావడం లేదు. ఈ వరదలు పట్టణ ప్రణాళికపై సవాల్ విసురుతున్నాయి. అభివృద్ధిలో పట్టణీకరణను వేరు చేసి చూడలేం. అయితే పట్టణీకరణలో క్రమబద్ధత లేకుండా పోయింది. సాంకేతిక విజయాల వేగంతో సమానంగా మన పట్టణ యంత్రాంగం అభివృద్ధి చెందడం లేదని స్పష్టమవుతోంది. ప్రపంచ స్థాయి నగరాలను నిర్మించడానికి ఉపయోగించే భూమిని వైపరీత్యాలను సైతం తట్టుకునేలా సిద్ధం చేయడంలో ప్రభుత్వాలు విఫలమవడమే కాదు, ఘన వ్యర్థాల నిర్వహణ, మురుగునీటి వ్యవస్థల్లో కూడా సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఏ నగరానికైనా ముందస్తు పట్టణ ప్రణాళిక (టౌన్ ప్లానింగ్) చాలా అవసరం, కీలకం. కానీ దేశంలో ఎక్కడ చూసినా అత్యంత నిర్లక్ష్యానికి, అవినీతికి నిలయమైన వ్యవస్థ ఏదైనా ఉందంటే అది పట్టణ ప్రణాళిక విభాగమే. పెరుగుతున్న నగర జనాభాకు తగిన ఆవాసాలను ప్రణాళికబద్ధంగా నిర్మించడం అనేది దేశంలోని చండీగఢ్ వంటి కొన్ని కేంద్ర పాలిత ప్రాంతాల్లో తప్ప మరెక్కడా కనిపించదు. ఫలితంగా వర్షపు నీరు ఎలాంటి ఆటంకాలు లేకుండా నగరం బయటకు వెళ్లే అవకాశం లేకుండా పోయింది. వరదలు ప్రత్యక్షంగా మానవ, పశు సంపదకు ప్రాణనష్టాన్ని కల్గించడంతో పాటు ఆస్తినష్టాన్ని కూడా కలుగజేస్తున్నాయి. పరోక్షంగా ఆయా నగరాల్లో ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా ప్రభావితమవుతోంది. 2017లో బెంగళూరులో సంభవించిన వరదలు కేవలం ఐటీ సెక్టార్‌లో రోజుకు రూ. 200 కోట్ల నష్టాన్ని కల్గించాయని అంచనా వేశారు.ప్రణాళిక లేని పట్టణీకరణ కారణంగా కొండలు, అడవులు, సహజ ప్రవాహాలు ఆక్రమణలకు గురవుతున్నాయి. వర్షపు నీటిని ఎలాంటి ఆటంకాలు లేకుండా నగరం బయట నదుల్లోకి తీసుకెళ్లి కలపాల్సిన వర్షపు నీటి నాలాలపై, చెరువులపై రాత్రికి రాత్రే కాలనీలు ప్రత్యక్షమైపోతున్నాయి. మురుగు నీటి పారుదల వ్యవస్థల నిర్వహణ కూడా సరిగా ఉండడం లేదు. వాటిలో చెత్త పేరుకుపోవడం వంటి కారణాల వల్ల కూడా వర్షపు నీరు నిలిచిపోయి వరద ముంపు ఏర్పడుతోంది. అందుకే పట్టణ ప్రాంతాల్లో సంభవించే వరదలకు మానవ తప్పిదాలే కారణమని స్పష్టమవుతోంది.పట్టణాల వరదలతో సమస్య ముగిసిపోలేదు. ప్రస్తుతం భారత జనాభాలో 35 శాతం మంది నగరాల్లో నివసిస్తున్నారు. 2050 నాటికి మన జనాభాలో దాదాపు 60 శాతం మంది గ్రామాల వీడి నగరాలకు వలసపోతారని అంచనాలున్నాయి. ఇప్పటికే పట్టణ ప్రాంతాలు పెరిగిన పట్టణీకరణతో తీవ్రమైన ఒత్తిడి ఎదుర్కొంటున్నాయి. ఇప్పటికే?నా శాస్త్రీయంగా, ప్రణాళికాబద్ధంగా నగరాలను తీర్చిదిద్దకపోతే మరిన్ని తీవ్రమైన సవాళ్లను ఎదుర్కోక తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రాబోయే దశాబ్దంలో ఉష్ణోగ్రతల పెరుగుదల కారణంగా, భారత ఉపఖండం సహా ఆగ్నేయాసియాలో తరచుగా వరదలు సంభవిస్తాయని ప్రపంచ బ్యాంక్ నివేదిక సూచించింది. ఈ నివేదికను ఏ ప్రభుత్వం కూడా సీరియస్‌గా తీసుకున్నట్టు కనిపించడం లేదు. పట్టణ ప్రణాళిక అనేది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక వ్యాపారంగా మారిపోయింది. ఇందులో రాజకీయ జోక్యాన్ని తగ్గించి శాస్త్రవేత్తలు, పట్టణ ప్రణాళికదారులకు వదిలేయాలి. బ్యూరోక్రసీ కఠినంగా వ్యవహరించాలి. పట్టణ సామర్థ్యం, ఒక నగరం అందుబాటులో ఉన్న నీటి వనరులు, ఇతర వనరుల లభ్యత, రోడ్లు భరించగలిగే ట్రాఫిక్ భారంతో పాటు, శాస్త్రీయమైన, తీవ్రమైన అధ్యయనం చేయాలి. నగరాల మాస్టర్ ప్లాన్‌లలో తరచుగా మార్పులు గందరగోళాన్ని పెంచుతున్నాయి. మాస్టర్ ప్లాన్‌లు ట్యాంపర్ ప్రూఫ్‌గా ఉండాలి. మార్పులు అనివార్యమైతే శాస్త్రీయ అధ్యయనం ద్వారానే అవి జరగాలి. అధిక వర్షాలు, నదీ ప్రవాహాలను పూర్తిగా నియంత్రించలేనప్పటికీ, మన నగరాల ప్రణాళికలో ప్రగతిశీల శాస్త్రీయ విధానాలను అమలుచేయనంత కాలం వరదలు ఏదో ఒక నగరంలో విధ్వంసం సృష్టిస్తూనే ఉంటాయి. ఆ విధ్వంసాలు ఒక్కోసారి నేరుగా ప్రజల ప్రాణాలు బలిచేస్తాయి. లేదంటే ఆర్థికంగా చంపేస్తాయి.

# సూర్యాస్తమయం వేళ ఇలా చేస్తే అదృష్టం మీ వెంటే!



ప్రతి పనిలో ఆటంకాలు ఎదురవుతుంటాయి. ఇలాంటి వాటి నుంచి విముక్తి పొందడానికి తోడ్పడే పరిహారాలు శాస్త్రాల్లో చాలా ఉన్నాయి. వీటిని అనుసరించి దేవతల అనుగ్రహం పొందవచ్చు.కొంత మంది ఎంత కష్టపడి పనిచేసినా.. అనుకున్నది సాధించలేరు. అలా జరగడానికి కారణం.. మనం నివసించే చోట లేదా, పనిచేసే చోట వాస్తు సరిలేకపోవడం కూడా కావచ్చు. కాబట్టి అపజయాలు ఎదురవుతున్నపుడు ఒకసారి వాస్తు ఎలా ఉందో చూసుకోవడం అవసరమే. అలాగే పరిహారాలు కూడా చేసుకోవడం మంచిదే. సూర్యాస్తమయం సమయంలో ఈ పరిహారాలు చేస్తే ధనవంతులయ్యే అవకాశం ఉంటుందని పండితులు చెబుతున్నారు. లక్ష్మీ కటాక్షం కలగాలని ప్రతి ఒక్కరూ ఆశిస్తారు. కుటుంబం లో సుఖసంతోషాల కోసమే అందరూ శ్రమిస్తారు. అందుకోసమే కష్టపడి పనిచేస్తారు. కొంత మందికి గ్రహచారం సరిగా లేక అదృష్టం కలిసి రాదు కొందరికి, మరి కొందరికి వాస్తు సరిగా లేక నష్టం జరుగుతుంది. ప్రతి పనిలో ఆటంకాలు ఎదురవుతుంటాయి. ఇలాంటి వాటి నుంచి విముక్తి పొందడానికి తోడ్పడే పరిహారాలు శాస్త్రాల్లో చాలా ఉన్నాయి. వీటిని అనుసరించి దేవతల అనుగ్రహం పొందవచ్చు. హిందు ధర్మంలో ఉదయ సంధ్య, సాయం సంధ్యలకు చాలా ప్రాధాన్యత ఉంటుంది. ఈ సమయాలను ప్రదోశ వేళలు అంటారు. ఈ సమయంలో చేసే శుభకార్యాలు లక్ష్మీ కటాక్షానికి కారణం అవుతాయని చెబుతారు. సూర్యోదయ, సూర్యాస్తమయ సమయాల్లో తప్పకుండా సూర్య నమస్కారం చేసుకోవాలి. ఇది సాకారత్మక శక్తి ప్రసారానికి దోహదం చేస్తుంది. సాయం సమయంలో చేసే పూజ కు చాలా మహత్తు ఉంటుంది. సాయం సమయంలో ఇంట్లోని పూజా మందిరంలో, తులసి ముందు దీపం వెలిగించాలి. సూర్యాస్తమయ సమయంలో అంటే సాయం సంధ్య వేళ ఇంట్లో దీపం వెలిగించి వెలుగును ఇంట్లోకి ఆహ్వానించాలి. ఇంట్లోకి చీకటి ప్రవేశించకుండా జాగ్రత్త పడాలి. చీకటి నెగెటివ్ ఎనర్జీకి ఆలవాలంగా ఉంటుంది. ఒకసారి నెగెటివిటీ ఇంట్లో ప్రవేశిస్తే కష్టాల పరంపర మొదలవుతుంది. అది మనశ్శాంతి దూరం చేస్తుంది. ఆర్థిక నష్టాలు కలిగించవచ్చు. కనుక ఇంట్లో చీకటి కాకుండా జాగ్రత్త పడడం అవసరం. సంధ్య వేళలో నిద్రపోవడ మంచిది కాదు. అది ఉదయ సంధ్య అయినా సాయం సంధ్య అయినా సరే. అందుకే ఉదయం సూర్యోదయానికి ముందే నిద్ర లేవాలని పెద్దలు చెబుతుంటారు. సాయం సంధ్య వేళలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిద్రపోకూడదు. ఇలా పడుకుంటే లక్ష్మి అలిగి వెళ్లి పోతుందట. సంధ్యా లక్ష్మీని ఆహ్వానించేందుకు సిద్ధంగా ఉండాలని శాస్త్రం చెబుతోంది. సూర్యాస్తమయ సమయంలో తప్పనిసరిగా పితరులను తలచుకొని వారి దీవెనలకోసం వేడుకోవాలట. ఇలా చెయ్యడం వల్ల వంశంలోని పూర్వీకుల దీవెనల వల్ల జీవితంలో దురదృష్టం ఎదురుకాకుండా ఉంటుంది. జీవితం విజయపథంలో నడుస్తుందని నమ్మకం. పితరుల దీవెనలు లేకపోతే జీవితంలో అడుగడుగునా అడ్డంకులు ఏర్పడుతాయని ప్రతీతి. కాబట్టి రోజు ఒకసారి పెద్దలను స్మరించుకొవడం వల్ల వారి దీవెనలు పొందవచ్చు. అందువల్ల కష్టాలు తీరిపోవచ్చు. ఇలాంటి కొన్ని చిన్న చిన్న పరిహారాలు చేసుకోవడం ద్వారా జీవితంలోకి సకారాత్మక శక్తిని ఆహ్వానించ వచ్చు. అకారణంగా కష్టాల పాలు కాకుండా మనలను మనం కాపాడుకోవచ్చు. గమనిక: పండితులు, వివిధ ఆధ్యాత్మిక పుస్తకాల్లో పేర్కొన్న కొన్ని

# పప్పు వండడానికి ముందు నీళ్లలో నానబెట్టమని చెబుతుంది ఆయుర్వేదం, ఎందుకు?

**- ప్రోటీన్ కోసం పప్పు తినేవాళ్లు ఎంతోమంది. వారి కోసమే ఈ కథనం.**



శాకాహారులు, మాంసాహారులు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తినే ఆహారం పప్పు. కందిపప్పు, పెసరపప్పు సెనగపప్పు ఇలా అన్ని రకాల పప్పులతో రకరకాల ఆహార పదార్థాలు, కూరలు వండుకునే వాళ్ళు ఎంతోమంది. పప్పును ఉడకబెట్టి, పోపు వేసి చేసే వంటకం ప్రతి ఇంట్లో సాధారణంగా కనిపిస్తూనే ఉంటుంది. ప్రోటీన్ కోసం ఇలా పప్పును తినేవాళ్లు ఎంతోమంది. మాంసాహారులకు చికెన్ నుంచి ప్రోటీన్ అధికంగా అందుతుంది. శాకాహారులకు మాత్రం పప్పే ప్రధాన ఆధారం. అయితే ఇప్పుడు పప్పును కుక్కర్లో పెట్టి ఉడికించి వెంటనే వండేస్తున్నారు. కానీ ప్రాచీన కాలంలో కుక్కర్లు లాంటివి ఉండేవి కాదు. అప్పుడు గంటల తరబడి పప్పును నీళ్లలో నానబెట్టి, ఆ తర్వాత ఉడికించి ఉండేవాళ్ళు. అయితే అప్పటి సాంప్రదాయ వంట ఉత్తమమైనది. పోషకాహార నిపుణులు కుక్కర్లో ఉడకబెట్టడానికి ముందు పప్పును కనీసం రెండు నుంచి మూడు గంటలు నీళ్లలో నానబెట్టడం మంచిదని సూచిస్తున్నారు.

### ఎందుకు నానబెట్టాలి?

కుక్కర్లో ఉడికిస్తే సరిపోతుంది కదా పప్పును ఎందుకు ముందుగా నీళ్లలో నానబెట్టాలి? అనే సందేహం మీకు వచ్చే ఉంటుంది. పప్పును ముందుగా నానబెట్టడం వల్ల వండిన తర్వాత ఆ వంటకానికి మృదుత్వం, అధిక రుచి వస్తుంది. అంతేకాదు వంట సమయం కూడా తగ్గుతుంది. ఆయుర్వేదం ప్రకారం పప్పును ముందుగా నీళ్లలో నానబెట్టడం వల్ల అందులో ఉండే ఫైటిక్ ఆసిడ్లు, టానిన్ల శాతం తగ్గుతుంది. ఈ ఫైటిక్ ఆసిడ్లు, టానిన్లు ఉంటే పప్పు తిన్నాక మన శరీరం పోషకాలను గ్రహించడాన్ని అడ్డుకుంటాయి. అలాగే కడుపు ఉబ్బరాన్ని కలిగిస్తాయి. కాబట్టి నీళ్లలో నానబెట్టి పప్పు వండడం వల్ల అలాంటి సమస్యలు రావు. ముఖ్యంగా నీళ్లలో నానబెట్టని పప్పును తినే వారిలో చాలామందికి పొట్ట అసౌకర్యంగా ఉండడం లేదా బరువు పెరగడం వంటివి జరుగుతాయి. కాబట్టి నీళ్లలో నానబెట్టి పప్పును వండితే ఇలాంటి సమస్యలు రావు. అంతేకాదు పప్పులు ముందుగా నీళ్లలో నానబెట్టడం వల్ల వాటిలోని ఆమ్ల ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు. ఆయుర్వేదం ప్రకారం పప్పు... నీళ్లలో నానితే వాటికి జీవం వస్తుందని అంటారు. శరీరానికి పప్పు అందించే ఆరోగ్య గుణాలు పెరుగుతాయి. జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా ఈ నానబెట్టిన పప్పులు ఎంతో సహాయపడతాయి. నీళ్లలో పప్పును నానబెట్టడం వల్ల అమైలేస్ ప్రేరేపించడంలో సహాయపడుతుంది. వీటిలో ఉండే సంక్లిష్ట పిండిని పదార్థాలను విచ్ఛిన్నం అయ్యేలా చేస్తాయి. దీనివల్ల శరీరం ఆ పప్పును సులభంగా జీర్ణం చేసుకుంటుంది. పోషకాలను శరీరం గ్రహించేలా చేయడానికి, జీర్ణక్రియ మృదువుగా జరిగేలా చూసుకోవడానికి పప్పులను నీళ్లలో నానబెట్టి ఆ తర్వాతే ఉడకబెట్టడం మంచిది. గమనిక: పలు అధ్యయనాలు, పరిశోధనలు, హెల్త్ జర్నల్స్ నుంచి సేకరించిన సమాచారాన్ని మీ అవగాహన కోసం ఇక్కడ యథావిధిగా అందించాం. ఈ సమాచారం వైద్యానికి లేదా చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు. ఆరోగ్యానికి సంబంధించి.. ఎలాంటి సందేహాలున్నా మీరు తప్పకుండా డాక్టర్‌ను సంప్రదించాలి. ఈ ఆర్టికల్‌లో పేర్కొన్న అంశాలకు ఎటువంటి బాధ్యత వహించవని గమనించగలరు.

### 'భారత్ చిట్టచివరి దుకాణం' ఏదో తెలుసా? ఎందుకీ పేరు?



సాధారణంగా చాలా విషయాల్లో.. మొదటిదానికి ఎంత ప్రాధాన్యం ఉంటుందో చిట్ట చివరి దానికీ అంతే ప్రాధాన్యం ఉంటుంది. ముఖ్యంగా ప్రాంతాల విషయంలో ఇది కనిపిస్తూ ఉంటుంది. ఇప్పుడు చెప్పుకోబోయే ఈ దుకాణం కూడా అంతే ప్రత్యేకమైనది. చిత్రంలోని కొట్టు పేరు భారత్ చిట్టచివరి దుకాణం (హిందుస్థాన్ కీ అంతిమ్ దుకాణ్). పేరేంటి అలా ఉంది అనుకుంటున్నారా? పేరులోనే ఉంది కథంతా. ఏంటంటే.. ఈ షాప్ భారత్, చైనా సరిహద్దు ప్రాంతంలోని భారత్ భూభాగమైన ఉత్తరాఖండ్‌లోని... చమోలీ జిల్లాలో ఉంది. ఇదో టీ స్టాల్. దీన్ని చందేర్ సింగ్ బద్వాల్ అనే వ్యాపారి నడుపుతున్నాడు. ఆ గ్రామంలో మొట్ట మొదటి టీ షాపు ఇదే. 25 ఏళ్ల కిందట దీన్ని ప్రారంభించారట. చిన్న షాపే. కానీ 3,118 మీటర్ల (10,229 అడుగులు) ఎత్తులో ఉంది. హిమాలయాల చెంత ఉన్న ఈ షాపు నుంచి చూస్తే అద్భుతమైన మంచు శిఖరాలు కనిపిస్తాయి. చైనా సరిహద్దుకి కొన్ని మీటర్ల దూరంలోనే ఈ షాపు ఉండటం విశేషం. అందుకే ఇక్కడికి వెళ్లిన ప్రతి ఒక్కరూ బద్వాల్ గారి టీ స్టాల్‌లో ఓ కప్పు చాయ్ కొట్టడంతో పాటు.. ఆ కొట్టు ముందర నిలబడి ఓ సెల్ఫీ కూడా దిగుతారు.

# ప్రపంచంలోనే ఎత్తయిన రైల్వే తీగల వంతెన..

**- వంతెన పొడవు ముప్పావు కిలోమీటరు - తుది పనుల్లో ప్రాజెక్టు నిర్మాణం**
**- ఈఫిల్ టవర్ కంటే 35 మీటర్లు పొడవు - భారీ గాలులు వచ్చినా ఏమీ కాని నిరోధకత**

మన దేశ నిర్మాణ రంగంలో మరో అద్భుతం వచ్చి చేరనుంది. జమ్మూ అండ్ కశ్మీర్ ప్రాంతంలోని కాట్రా, బనిహాల్ మధ్య 111 కిలోమీటర్ల మార్గంలో ఈ ప్రాజెక్టు నిర్మితమవుతోంది. పనులు తుది దశకు చేరుకున్నాయి. చీనాబ్ నదిపై నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టుకు చాలా విశిష్టతలు ఉన్నాయి. గంటకు 213 మైళ్ల వేగంతో వీచే గాలులను నిరోధించి తట్టుకోగల సామర్థ్యంతో దీన్ని నిర్మించారు. ఈ తీగల రైలు వంతెనపై100 కిలోమీటర్ల వేగంతో రైళ్లు ప్రయాణించొచ్చు. గాలుల వేగం 90 కిలోమీటర్లు దాటిన సందర్భాల్లో రైళ్లను నిలిపివేస్తారు. కేబుల్ ఆధారిత వంతెన మధ్య భాగం నది ఉపరితలం నుంచి 331 మీటర్ల ఎత్తులో ఉంటుంది. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే కశ్మీర్ వ్యాలీ మొత్తం రైల్వే నెట్ వర్క్ తో అనుసంధానం అవుతుంది. వంతెన పొడవు 725.5 మీటర్లు. 2003లో అనుమతులు రాగా, 2004లో నిర్మాణం ప్రారంభమైంది. మొత్తానికి దీని నిర్మాణాన్ని ముగింపుదశకు తీసుకొచ్చారు. ప్రపంచంలోనే ఎత్తయిన రైల్వే బ్రిడ్జి ఇదేనట. ప్యారిస్ లోని ఈఫిల్ టవర్ కంటే ఈ వంతెన పొడవు 35 మీటర్లు అధికం. పర్వత ప్రాంతాల నడుమ ఎత్తయిన ప్రదేశంలో ఇది ఉంది. పనులు తుది దశకు చేరుకోగా, మరో రెండు నెలల్లో ప్రారంభం కానుంది. 47 సెగ్మెంట్లకుగాను 41 పూర్తియినట్టు, మిగిలినవి ఏప్రిల్ చివరికి లేదంటే మే నెల మొదట్లో పూర్తవుతాయని ఓ అధికారి తెలిపారు.





# జీడిమెట్లలో ఆర్టీసీ బస్ స్టాప్ టర్మినల్ ఏర్పాటు చేయండి

**-ఎమ్మెల్యేకు కోల రవిందర్ ముదిరాజ్ వినతి**



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) జీడిమెట్ల బస్ డిపో సమీపంలో గల ఖాళీ స్థలంలో ఆర్టీసీ బస్ స్టాప్ టర్మినల్ ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం సామాజిక కార్యకర్త కోల రవిందర్ ముదిరాజ్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఒక వినతిపత్రం అందజేశారు. అనంతరం రవిందర్ మాట్లాడుతూ డిపో పక్కన గల ఖాళీ స్థలాన్ని ఐడీఏ వారు ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని, కూకట్‌పల్లి ప్రశాంత్ నగర్లో ఏర్పాటు చేసిన విధంగా జీడిమెట్లలో బస్ టర్మినల్ ఏర్పాటు చేయడం వల్ల వివిధ జిల్లాలకు వెళ్లే ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని, వ్యాపారస్తులకు ఉపాధి, అదేవిధంగా ఆర్టీసీకి ఆదాయం కూడా వస్తుందని ఎమ్మెల్యేకు వివరించినట్లు రవిందర్ తెలిపారు. అందుకోసం సంబంధిత డిపో ఆర్టీసీ అధికారులతో మాట్లాడి స్థలాన్ని పరిశీలించే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరగా అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు రవిందర్ తెలిపారు. రవిందర్ వెంట మధు, ఎండి మన్నన్, రాము యాదవ్, వెంకటేష్‌లు ఉన్నారు.

## సొంత నిధులతో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

**- కార్పొరేటర్లు వి.పూజిత జగదీశ్వర్ గౌడ్**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కార్పొరేటర్లు వి.పూజిత జగదీశ్వర్ గౌడ్ మంగళవారం నోటు పుస్తకాలను పంపిణీ చేశారు.డివిజన్ పరిధిలోని శాంతి నగర్ గంగరంలో ఉన్న ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు సొంత నిధులతో సమకూర్చిన నోటు పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ ఇచ్చిన స్ఫూర్తితో వారు తీసుకున్న నిర్ణయం వల్ల విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండే విధంగా విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు, విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని వినియోగించుకొని,ఉన్నతంగా చదవాలని ఆకాంక్షించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపరిచేందుకు కృషి చేస్తుందని.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఫలితాలు సాధించడం శుభపరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్,కృష్ణ ముదిరాజ్,హాఫీజ్ పెట్ డివిజన్ అధ్యక్షులు లక్ష్మరెడ్డి,వార్డ్ సభ్యులు శేఖర్ ముదిరాజ్, రాజు,భగత్ ముదిరాజ్,కంది జ్ఞానేశ్వర్, ఆంజనేయులు యాదవ్, శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్, సుధాకర్,దేవరాజ్,నర్సింహ,అశోక్,కృష్ణ,మల్లేష్,రాజేందర్,అంబేద్కర్,అనిల్, సాయి యాదవ్, సాజిద్,పద్మ రావు,ఇస్మాయిల్ ఖాన్, గోపి, తులసీదాస, వేరేందర్,హనీఫ్ మహిళలు అరుణ రేఖ, లక్ష్మీ, పద్మ, శ్రీలక్ష్మి,విజయ,పద్మావతి, సరితా పాల్గొన్నారు.

## పాలిథీన్ వస్తువులను నిషేదిద్దాం - ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

**- సామాజిక కార్యకర్త కోల రవిందర్ ముదిరాజ్**



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) పాలిథీన్ కవర్లతో తయారు చేసే భోజన ప్లేట్లు, ఇతర వస్తువుల వాడకాన్ని నిషేదించి మన ఆరోగ్యాలను కాపాడుకోవాలని సామాజిక కార్యకర్త కోల రవిందర్ ముదిరాజ్ మంగళవారం ఒక ప్రకటనలో ప్రజలను కోరారు. ఆయన మాట్లాడుతూ లక్షలు ఖర్చు పెట్టి నిత్యం మనం ఎన్నో రకాల శుభాకార్యాలు నిర్వహిస్తుంటామని, అందులో ఇలాంటి పాలిథిన్ కవర్లతో చేసిన భోజన ప్లేట్లు వాడటం వల్ల మనకు తెలియకుండానే అనేక రోగాలను కొనితెచ్చుకుంటున్నామని, కావున వాటిని నిషేధించి ప్రకృతి నుండి లభించే మోదుగ ఇస్తరాకు, అరిటాకుల్లో భోజనం చేయడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని, అంతేకాక పర్యావరణం సమతుల్యంగా ఉండి ఆరోగ్యవంతమైన జీవనం గడిపేందుకు క్రమంగా దోహదపడుతుందన్నారు. దీంతో గ్రామాల్లోని రైతులకు, మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయన్నారు.

# వర్టెక్స్ ఏజెన్సీ ఇష్టారాజ్యంగా భవన నిర్మాణాలు చోద్యం చూస్తున్న అధికారులు

**-సెట్ బ్యాక్ వదలకుండా నిర్మాణాలు అక్రమ కట్టడాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిన శేరిలింగంపల్లి జీ. ఏచ్.ఎం.సి.**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) లోతైన సెల్లార్ తవ్వడం వల్ల పక్కనున్న అపార్ట్మెంట్లు లోపలికి కృంగిపోవడంతో బెంబేలెత్తిన జనం పరామర్శించిన బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఈరోజు గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల విలేజ్లో వర్టెక్స్ కంపెనీ వారు పెద్దపెద్ద భవనాలను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నారు. గత మూడు నాలుగు రోజుల నుండి పడుతున్న భారీ వర్షాలకు నిర్మాణం చేపడుతున్న సెల్లార్ గుంతకు ఆనుకొని ఉన్న ప్రహరీ గోడ కూలిపోవడంతో అపార్ట్మెంట్ వాసులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురవుతున్నారు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ఇళ్లను ఖాళీ చేసి వేరే ప్రదేశానికి తరలి వెళ్లారు. ఈ ఘటనపై రాష్ట్ర బిజేపి కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ జరిగిన నష్టానికి పూర్తి బాధ్యత వర్టెక్స్ ఏజెన్సీదే స్థానిక ఎమ్మెల్యే బాధ్యత వహించాలని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పర్మిషన్స్ ఇస్తూ అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఇలాంటి అక్రమ కట్టడాలను అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రోత్సహిస్తూ ప్రజలను నిత్యం ఇబ్బందులకు గురి చేస్తున్నారని తక్షణమే ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న ఏజెన్సీ పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అపార్ట్మెంట్ వాసులకు భారతీయ జనతా పార్టీ పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్లేష్, బసంత్ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, వినయ్, శివ ,నవీన్ రెడ్డి, అనిల్, బాలరాజు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత స్కూల్ బ్యాగ్ పంపిణీ

**-రఘునాథ్ ఫౌండేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి ఐదు మంది పదవ తరగతి విద్యార్థులకు ఉన్నత చదువులు పూర్తిచేసి ఉద్యోగం పొందే వరకు ఫౌండేషన్ తరపున చదివిస్తామని హామి శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ బ్యాగ్స్ పంపిణీ జరిగింది. విద్యార్థులకు పుస్తకాలకు మధ్య వారధి లాంటిది. రఘునాథ్ ఫౌండేషన్ చేర్మన్ రఘునాథ్ యాదవ్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 6 నుంచి 10వ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థికి ఉచితంగా స్కూల్ బ్యాగ్ పంపిణీ చేయాలనే ఆలోచనతో మియాపూర్ డివిజన్ లోని ఉన్నత పాఠశాలలో ఈ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ డివిజన్ లోని ప్రభుత్వ పాఠశాలలోనీ ప్రతి విద్యార్థికి మా ఫౌండేషన్ ద్వారా స్కూల్ బ్యాగ్ ఉచితంగా అందిస్తామని అంతే కాకుండా 10వ తరగతి ఫలితల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి ఐదు మంది విద్యార్థులకు ఉన్నత విద్యకు ఫౌండేషన్ తరపున ఉద్యోగంలో చేరేవరకు పూర్తి సహాయ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. చదువుకునేది ప్రభుత్వ పాఠశాలలో అయినా చాలా చక్కటి క్రమశిక్షణతో మెలగాటంతో విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసుందర ను పాఠశాల బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కుమార్ సాగర్, భారత్ యాదవ్, ఉదయ్ బాక్సర్, పవన్, పులికొండ రాజు, శ్రీకాంత్ నాయక్, కిరణ్ రెడ్డీ, రాజేష్, సురేష్, రవి, శ్రీను, జావీద్, అరుణ్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధినిర్ధారణ పరీక్ష కేంద్రాల పనితీరు పర్యవేక్షించిన రాష్ట్ర బృందం





కరీంనగర్ (ప్రశ్న న్యూస్) క్షయ నిర్ధారణ పరీక్ష కేంద్రాల పని తీరును పర్యవేక్షించే కార్యక్రమంలో బాగంగా రాష్ట్ర క్షయ శిక్షణ కేంద్ర నలుగురు సభ్యుల బృందం రెండు టీములుగా ఏర్పడి జిల్లాలోని క్షయ నిర్ధారణ పరీక్ష కేంద్రాలలో పర్యటించి లాబ్ టెక్నిషియన్ల పనితీరును సమీక్షించారు. ఒక టీం సభ్యులు రవికుమార్ సంతోజు, రాధిక మానకొండూరు, రామడుగు, ప్రతిమా మెడికల్ కాలేజి, సిబినాట్ కేంద్రం, చలమాడ మెడికల్ కాలేజి,లను సందర్శించగా డాక్టర్.బిందు భార్గవి, సుధాకర్ జమ్మికుంటా, హుజూరాబాద్ కేంద్రాలను సందర్శించి క్షయ నిర్ధారణ పరీక్షల నాణ్యత, రికార్డుల నమోదు, ల్యాబ్ టెక్నిషియన్ల పని తీరును సమీక్షంచారు. జిల్లా క్షయ నియంత్రణాధికారి డాక్టర్.కే.వి. రవీందర్ రెడ్డి, సిబ్బంది నరేష్, సాజీద్, అమరేందర్, కిరణ్ తదితరులు టీం సభ్యులతో జిల్లాలోని పరిస్థితిపై చర్చించారు. ఈ సందర్భంగా టీం సభ్యులు జిల్లాలో క్షయ నిర్ధారణ పరీక్షల నాణ్యత,ల్యాబ్ టెక్నిషియన్ల పనితీరుపై తమ సంతృప్తిని వ్యక్తం చేస్తు క్షయ నిర్మూలనలో భాగంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలలో మరింతగా నాణ్యత పెంచాలని సూచించారు.

# అర్హులకు ప్రభుత్వ సేవలు అందించేందుకే 'జగనన్న సురక్ష

**-తాసిల్దార్ శివరామ సుబ్బయ్య**



ఓజిలి (ప్రశ్న న్యూస్ ) ప్రభుత్వం ద్వారా అందే సేవలను మరింతగా అర్హులకు అందిం చేందుకే జగనన్న సురక్షకార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని తాసిల్దార్ శివరామ సుబ్బయ్య, ఎంపీడీవో రజినీకాంత్ అన్నారు. ఓజిలి మండలంలోని కురుగొండ పంచాయతీలో జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎంపీడీవో రజినీకాంత్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా తాసిల్దార్ శివరామ సుబ్బయ్య,వైసిపి సీనియర్ నాయకులు గెడి. వేణు రెడ్డి, యువ నాయకులు ఆరణి దిలీప్ కుమార్ రెడ్డి,సర్పంచ్ శ్రీలక్ష్మి,ఆరణి కోటి రెడ్డి, పాల్గొన్నారు. అనంతరం లబ్దిదారులకు సంబంధించిన సర్టిఫికెట్లు లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం తాసిల్దార్ శివరామ సుబ్బయ్య, ఎంపీడీవో రజనీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు మిగిలి పోయిన అర్హులు, సమస్యలను గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సేవలు అందేలా చేయడమే జగనన్న సురక్షా కార్యక్రమం లక్ష్యమన్నారు.అర్హత ఉన్నవారందరికీ సంక్షేమ పథకాలను అందించడమే కాకుండా, అవసరమైన ప్రభుత్వ సేవలను అందించడానికి జగనన్న సురక్ష కార్యక్రమాన్నినిర్వహిస్తున్నామని తెలిపారు. దీనిలో భాగంగా 11 రకాల సేవలను ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వైసిపి సీనియర్ నాయకులు గెడి. వేణు రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు రారాజు సీఎం జగన్ మోహన్ రెడ్డి అని సంక్షేమ ఫథకాలు కొనసాగించడంలో ప్రపంచంలో ఎవరూ సాటిరారని సంక్షేమ ఫథకాలకు రారాజు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఒక్కడే అని రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరగని రీతిలో అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, అభివృద్ధి పథకాలకు ప్రాధాన్యతిస్తున్న ప్రభుత్వం వైసిపి అని ఆయన అన్నారు. వైసిపి యువ నాయకులు ఆరణి దిలీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఎన్నో సమస్యలతో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని గమనించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆ సమస్యలను ప్రజలు ఇంటి వద్దకే వచ్చి పరిష్కరించేందుకే ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారని యువ నాయకులు కురగొండ మాజీ సర్పంచ్ ఆరణి దిలీప్ రెడ్డి అన్నారు.సూళ్లూరుపేట నియోజకవర్గం ప్రజలకు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న శాసనసభ్యులు టిటిడి పాలక సభ్యులు కిలివేటి సంజీవయ్య సేవలను కొనియాడారు. గ్రామ అభివృద్ధికి తాను ఎప్పుడు ముందుంటారని ఆయన తెలియజేశారు. ఈసారి కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని నియోజకవర్గంలో కిలివేటి సంజీవయ్యని ఎమ్మెల్యేగా,రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవడం మన ముఖ్య బాధ్యతని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్, విఆర్ఓ దిలీప్ కుమార్, ఎపి యం నిర్మల, ఏపీవో ఉషారాణి, టి ఏ మహేష్, ఏఎస్ఐ రాధా, సచివాలయ సిబ్బంది, పోలీస్ ఇబ్బంది, అని శాఖలఅధికారులు, ప్రజాప్రతినిధులు, వాలంటీర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

## విద్యతోనే ఉన్నత సమాజం

**- కొమ్మనేటూరు జగనన్న సురక్షలో ఆర్డీఓ.కిరణ్ కుమార్**



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) పేదలకు విద్యావకాశాలు మెరుగుపరచాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సమూల మార్పులు తీసుకొచ్చారని విద్యతోనే ఉన్నత విలువలతో కూడిన జీవితాన్ని గడపవచ్చని ఆర్డీఓ ఎం. కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం గూడూరు మండలం కొమ్మనేటూరులో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపేద విద్యార్థులు చదువుకు దూరం కాకుండా ఉండేందుకు అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన కార్యక్రమాల ద్వారా ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు. ప్రగతి ఫలాలు అందిన రోజే నిర్దేశిత లక్ష్యాలు నెరవేరుతాయని అభిప్రాయపడ్డారు. విలువలు గల విద్యతోనే ఉన్నత సమాజ నిర్మాణం సాధ్యమన్నారు. చదువుకునే వారికి ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలుస్తోందన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల కంటే పెద్దఎత్తున సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయని తెలిపారు. ప్రపంచంతో పోటీ పడేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టామన్నారు. పేద పిల్లలందరూ ఉన్నత విద్య అందుకోవాలన్నారు తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా స్కూల్ కు పంపాలన్నారు. ముఖ్యంగా బాలికలు విద్యను ప్రోత్సహించాలన్నారు. బాలికలు విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. జగనన్న సురక్ష పథకంతో అనేకమంది ఎస్టీలు ఆధార్ కార్డులు, కుల ధృవీకరణ పత్రాలు పొంది అమ్మ ఒడికి అర్హత పొందడం ఆనందంగా ఉందన్నారు. 11 రకాల ధృవీకరణ పత్రాలు నేరుగా ఇంటివద్దకే వచ్చి అందించే అధ్భుతమైన కార్యక్రమం అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఆర్డీఓ చేతులమీదుగా కొమ్మనేటూరు పంచాయతీలోని లబ్దిదారులకు ధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ యామిని, ఎంపీటీసీ గడ్డం సహదేవ్, కందలి సర్పంచ్ బల్లి వెంకటేశ్వర్లు, కొమ్మనేటూరు సర్పంచ్ పాలెపు వెంకటమ్మ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫీవర్ సర్వేలో ఏవైనా లక్షణాలు వుంటే

# వెంటనే వైద్య పరీక్షలు చేయాలి

**తిరుపతి** జిల్లాలో డెంగ్యూ కేసులు నమోదు అవుతున్నాయి, ప్రస్తుతం జరుగుతున్న ఫీవర్ సర్వే లో జ్వరం లక్షణాలు వుంటే వెంటనే వైద్య పరీక్షలు చేపట్టి చికిత్స అందించా లని జిల్లా కలెక్టర్ కె వెంకట రమణా రెడ్డి ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించగా, డివిజన్ , మండల స్థాయి అధికారులు వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డెంగ్యూ , మలేరియా కేసులు నమోదు అవుతున్నాయి, ఫీవర్ సర్వే గత మూడు రోజులుగా వాలింటర్ , ఆశా , ఏ ఎన్ ఎం లు చేపడుతున్నారు, పుత్తూరు , అలాగే అర్బన్ ప్రాంతాల్లో సర్వే చాలా నిదానంగా జరుగుతున్నది, ఎంపిడిఓ లు పూర్తి మానిటర్ చేయడం జరగాలి అన్నారు. సర్వే లో లక్షణాలు వుంటే ఇప్పటికే మీకు కిట్లు ఇవ్వ దం జరిగింది వెంటనే పరీక్షలు చేపట్టి వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. ఐ సి డి ఎస్ అధికారులు రక్త హీనత గల గర్భిణీలు, చిన్నపిల్లల పై దృష్టి పెట్టి పౌష్టికాహారం, ఐ ఎఫ్ ఏ మందులు అందించాలని అన్నారు. ఎక్కువ అనీమియా వున్న అంగన్ వాడి కేంద్రాల పర్యటన తరచూ చేపట్టాలని అన్నారు. ఉపాధి హామీ పనులు జాబ్ కార్డులు వున్నవారికి ఉపాధి కల్పించాలి, ఇప్పటివరకు ప్లాంటేషన్ 2085 ఎకరాలకు మంజూరు ఇచ్చిన వాటి పిట్టింగ్ ఈ వారం లో పూర్తి చేయాలి అన్నారు. ఉద్యాన పంటలు ప్రోత్సాహం పై నిర్దేశించిన లక్ష్యాలకు అంచనాలు పూర్తిచేయాలి అన్నారు. స్పందన లో అందిన వినతులు అర్థవంతం గా పరిష్కారం చూపనవి ఆడిట్ లో ఓపెన్ అవుతున్నాయి, ఓపెన్ అయినవి సంబంధిత పిర్యాదు దారు వద్దకు అధికారులు వెళ్ళి పరిష్కరించాలని అన్నారు. జిల్లా జగనన్న సురక్ష క్యాంపులు మరో రెండు రోజుల్లో పూర్తి కానున్నాయి అన్నారు.ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు సచివాలయా లు, ఆర్ బి కే లు, విలేజ్ హెల్త్ సెంటర్లు పూర్తి అయినవి ఎప్పటికప్పుడు సంబంధిత శాఖలకు అప్పగించాలి అన్నారు. పూర్తి కావస్తున్నవి ఈ నెలకు ఆఖరు నాటికి పూర్తి చేసి అప్పంగించాలని అన్నారు. పనులు జరిగిన బిల్లులు ఎప్పటికప్పుడు అప్ లోడ్ చేయాలి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం అందిన వినతులు కు మంజూరు అయిన పనులు వేగవంతం చేయాలని సూచించారు. కలెక్టరేట్ నుండి డి ఎల్ డి వో లు సుశీల దేవి, ఆదిశేష రెడ్డి, పంచాయితీ రాజ్ ఇంజనీర్ శంకర నారాయణ, పిడి లు డ్వామా శ్రీనివాస ప్రసాద్, హౌసింగ్ వెంకటేశ్వర రావు, ఐ సి డి ఎస్ జయలక్ష్మి, డి ఎం హెచ్ ఓ శ్రీహరి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద్ రావు , జిల్లా అధికారులు పాల్గొనగా వర్చువల్ లో డివిజన్ ,మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో ,ఎంపీడీవో కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాలు

**- జగనన్న సురక్ష ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారం**



**కౌతాళం** జగనన్న సురక్ష ద్వారా ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించడం జరుగుతుందని,గ్రామాల్లో నెలకొన్న ప్రజల సమస్యల పరిష్కారం కోసం జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంపీడీవో సుబ్బరాజు, డిప్యూటీ తాసిల్దార్, మండల నాయకులు ప్రహ్లాద చారి ,గ్రామ సర్పంచ్ పాల్ దినాకర్ , మాజీ ఎంపిటిసి చౌదరి బసవ ఎంపీపీ అమరేషప్ప, వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి, కోఆప్షన్ మెంబర్ మాబుసబ్, ఉన్నత పాఠశాల చైర్మన్ వడ్డే రాముడు, బిమేష్, తెలియజేశారు. మంగళ వారం మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం నందు మరియు ఎంపీడీవో కార్యాలయం నందు జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. అధికారులు.నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల సమస్యలను పరిష్కరించి, ప్రజలకు లబ్ధి చేకూర్చుట కొరకే జగనన్న సురక్ష పథకాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని ఆయన తెలియజేశారు.ప్రతి ఒక్క వాలంటరీ ప్రతి ఇంటికి వెళ్ళి వారికి సంక్షేమ పథకాలు పొందారో లేదో తెలుసుకొని,వారి సమస్య ఏమైనా ఉంటే మీ వార్డు నందు సమస్యలు వుంటే వాలంటీర్లకు తెలియజేయలని కోరారు.ప్రజల సమస్య పరిష్కారం కోరకు అధికారులు నేరుగా వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆయన తెలియజేశారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను సమర్పించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సచివాలయం అధికారులు,గ్రామ వాలంటీర్లు, వైయస్సార్సీపి నాయకులు,సచివాలయ కన్వీనర్లు,గృహసారతులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ పథకాలు అందించాలి

**- నగర మేయర్ బి.వై. రామయ్య**



**కర్నూలు** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని నగర మేయర్ బి.వై. రామయ్య ఆదేశించారు. బుధవారం నుంచి 19వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం మేయర్ తన క్యాంపు కార్యాలయంలో 19వ వార్డుకు సంబంధించిన మున్సిపల్, విద్యుత్ అధికారులు, సచివాలయ సిబ్బంది, వార్డు నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బుధవారం నుంచి 19వ వార్డులో 47వ సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరంగా 19వ వార్డుకు చాలా ప్రాధాన్యత ఇచ్చామని, రోడ్లు, డ్రైనేజీ కాలువలు, పార్కులు, స్టేడియం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. ఇప్పటికే 6 సచివాలయ పరిధుల్లో జగనన్న సురక్ష కార్యక్రమాలు కూడా పూర్తి అయ్యాయని చెప్పారు. ప్రజలు ఎవరైనా సమస్యలు చెబితే వాటిని గంటల వ్యవధిలోనే పరిష్కరించాలని, అందుకు తగ్గ సహకారం తాను అందిస్తానని వెల్లడించారు. 19వ వార్డులో జరిగే ఈ కార్యక్రమం ఎంతో ప్రత్యేకంగా నిలవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.గోపాల్ రెడ్డి, డిఈఈ రవిప్రకాష్ నాయుడు, ఏఈలు జనార్ధన్, రాచయ్య, శానిటేషన్ ఇంస్పెక్టర్ ఆర్.రాజు, విద్యుత్ శాఖ ఏఈ శ్రావణ్, నాయకులు కనికే శివరాం స్వామి, విష్ణువర్ధన్ రెడ్డి, కే.అనిల్ కుమార్, డేవిడ్, నాగరాజు, రమణ, నాగేశ్వరావు, వేదవతి, చంద్రిక, చిన్న, శ్రీను, రాజేష్, మేస్త్రి నర్సింహులు, శ్రీనివాసరెడ్డి, ఆయా సచివాలయ అడ్మిన్లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకాన్ని

# సద్వినియోగంచేసుకోవాలి

**23వ డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాసులు రెడ్డి**



**నెల్లూరు.** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని నెల్లూరు కార్పొరేషన్ లోని 23వ డివిజన్స్ లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచనల మేరకు నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి 23వ డివిజన్ బీవి నగర్ ఏ ఎన్ ఆర్ కళ్యాణమండపంలో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో ప్రజలకు అన్ని విధాల మంచి చేకూరే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులకు, గ్రామ వార్డు సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు, అన్ని విధాల సహకారం అందించిన వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ప్రభాకర్ రెడ్డి , ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగర మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మట్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని విధాల ప్రజలకు సేవా కార్యక్రమాలు సకాలంలో అందించడంలో ముందు ఉంటుందన్నారు. స్థానిక డివిజన్ నాయకులు కార్పొరేటర్స్ ఒరిస్సా శ్రీనివాసులు రెడ్డి, 23 వైఎస్ఆర్సిపి డివిజన్ అధ్యక్షులు పత్తిపాటి పుల్లారెడ్డి, వై మల్లికార్జున్ రెడ్డి, పీ మల్లికార్జున్ రెడ్డి, సిహెచ్ కేశవులు, కాకుటూరు శివయ్య, ఏ తిరుపాలయ్య, పాలేటి శివకుమార్,జిల్లా వైఎస్ఆర్సిపి మహిళా విభాగం అధ్యక్షురాలు, కార్పొరేటర్ మొయిల్లా గౌరీ,22 వ డివిజన్ కార్పొరేటర్ మూలే విజయ భాస్కర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు సిహెచ్ హరిబాబు యాదవ్, శివ సునీల్ రెడ్డి, రొంపిచర్ల సుబ్బారెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, సన్నపరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, నెల్లూరు రూరల్ మండలం జెసిఎస్ ఇంచార్జ్ మొయిళ్ళ సురేష్ రెడ్డి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు ముందు జగన్‌కు బిగ్ ఝలక్..

**- పార్టీ మారే యోచనలో ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్?**

**అమరావతి** వానాకాలంలో తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం రాజకీయాలు ఒక్కసారిగా హీటెక్కాయి. అధికార పార్టీలో కుమ్ములాటలు బజారున పడ్డాయి. గత కొద్ది రోజులుగా మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్-ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ మధ్య తలెత్తిన విభేదాలు ప్రస్తుతం తారాస్థాయికి చేరాయి. బహిరంగంగానే మీడియా ఎదుట ఒకరి మీద ఒకరు ఆరోపణలు, విమర్శలు గుప్పించుకుంటున్నారు. ఇటీవల ఈ పంచాయితీ తాడేపల్లి సీఎం క్యాంప్ ఆఫీస్‌కు చేరింది. అక్కడ స్వయంగా ముఖ్యమంత్రి జగనే (జోక్యం పుచ్చుకుని నచ్చజెప్పినా ఏ మాత్రం సద్దుమణగకపోగా ప్రస్తుతం మరింత హాట్ హాట్‌గా నడుస్తోంది. మంత్రి-ఎంపీ మధ్య నెలకొన్న ఆధిపత్య పోరు కేడర్‌ను అయోమయంలో పడేయడమే కాకుండా అధిష్టానానికి తలనొప్పిగా మారింది.మరోసారి హైకమాండ్ నుంచి పిలుపు రావడంతో ఎంపీ బోస్, ఆయన తనయుడు తాడేపల్లికి చేరుకున్నారు. తొలుత ముఖ్యమంత్రి జగన్‌తో భేటీ అవుతారని భావించారు. కానీ చివరి నిమిషంలో తూర్పుగోదావరి జిల్లా ఇంఛార్జ్ మిథున్‌రెడ్డితో తండ్రీకొడుకులిద్దరూ సమావేశం అయ్యారు. ఈ భేటీలో మిథున్‌రెడ్డి.. బోస్ తీరును తప్పుపట్టినట్లుగా తెలుస్తోంది. సీనియర్ లీడర్ అధిష్టానాన్ని ధిక్కరించేలా వ్యవహారించొద్దంటూ సూచించినట్లు సమాచారం. కానీ బోస్ మాత్రం ఆయన వ్యాఖ్యలు పట్టించుకోనట్లు తెలుస్తోంది. మంత్రి వేణుకు రామచంద్రపురం టికెట్ ఇస్తే మాత్రం పార్టీ వీడడం తప్పదని హెచ్చరించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ విషయంలో ఎంత పెద్ద వారు చెప్పినా వినబోనని బోస్ తెగేసి చెప్పినట్లు తెలుస్తోంది. తన కుటుంబానికే రామచంద్రాపురం టికెట్ ఇవ్వాలని.. లేదంటే ఇండిపెండెంట్‌గానైనా పోటీ చేస్తానని స్పష్టం చేశారని సమాచారం. మంత్రి వేణుతో సిట్టింగ్ ఏర్పాటు చేస్తానని మిథున్‌రెడ్డి అనగానే అలా కుదరదని బోస్ కుండబద్ధలు కొట్టినట్లు చెప్పారంట. ఇందుకోసం మిథున్‌రెడ్డి ఎంత బుజ్జగించినా బోస్ ససేమిరా అన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. వేణు కింద పని చేసే వాళ్లు ఎవరూ లేరంటూ మిథున్‌రెడ్డి ముందు బోస్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఇక తాజా పరిణామాలు చూస్తుంటే పిల్లి సుభాష్ చంద్రబోస్ తిరుగుబావుటా ఎగరవేయడం ఖాయమనిపిస్తోంది? జగన్ గుండెల్లో ఉన్నారని పైకి చెబుతున్నా వైసీపీకి మాత్రం గట్టి షాక్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది? ప్రస్తుత కామెంట్లు చూస్తుంటే అలానే అనిపిస్తోంది. అధిష్టానం దూతలు ఓ వైపు చర్చలు జరుపుతున్నా? ఏ మాత్రం పిల్లి మెత్తబడడం లేదు. దీంతో ఆయన పార్టీ వీడడం ఖాయమని టాక్ వినిపిస్తోంది. అయితే పిల్లి సుభాష్ చంద్రబోస్ టీడీపీ నుంచి గానీ.. జనసేన నుంచి పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. ఇంకోవైపు వైసీపీ స్థాపన నుంచి ఉన్న సీనియర్ నేత కావడం.. అంతేకాకుండా మంత్రి పదవి కూడా విడిచిపెట్టి జగన్ దగ్గరకు రావడంతో పిల్లిని విడిచిపెట్టుకోవడం అధిష్టానం కూడా అంత సముఖంగా లేనట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

# కోడికత్తి కేసు

**- సీఎం జగన్ పిటిషన్ను తోసిపుచ్చిన ఎన్ఐఏ కోర్టు**

**విజయవాడ** కోడి కత్తి కేసులో కుట్ర కోణంపై మరింత లోతుగా దర్యాప్తు చేయాలని జగన్ తరఫు న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్ను విజయవాడ ఎన్ఐఏ కోర్టు కొట్టివేసింది. వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరుతూ జగన్ వేసిన పిటిషన్పై వచ్చే నెల 1న విచారణ జరుపుతామని కోర్టు తెలిపింది. నిందితుడు శ్రీనివాస్ నాలుగేళ్లుగా జైల్లోనే ఉన్నారని, బెయిల్ ఇవ్వాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్ పైనా ఆగస్టు 1న విచారణ చేపడతామని ధర్మాసనం తెలిపింది. ప్రస్తుతం నిందితుడు శ్రీనివాస్ రాజమహేంద్రవరం జైల్లో ఉన్నారని.. విజయవాడ ఎన్ఐఏ కోర్టులో రెగ్యులర్ విచారణకు హాజరుకావడం ఇబ్బంది మారిందని అతని తరఫు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తెచ్చారు.

## జగనన్న సురక్ష పథకంతో అర్హులకు

# ఉచిత ధ్రువీకరణ పత్రాలు

**- సామాన్యుడి సమస్యకు పరిష్కారం సురక్ష**

**నందికొట్కూరు :** జగనన్న సురక్ష పథకంతో అర్హులకు ఉచిత ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి. కమిషనర్ కిషోర్ అన్నారు. మంగళవారం నందికొట్కూరు పట్టణంలోని 14వ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకం పేదప్రజలకు రక్షణ కవచం లాంటిదని పథకం వలన ప్రజల సమస్యలు సత్వరం పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు.మాట్లాడుతూ ... ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలోనే మహిళలకు సంక్షేమ పాలన అందిస్తూ పెద్దపీట వేస్తున్నారని ప్రతిపక్షాల మినీ మేనిఫెస్టోను మహిళలు నమ్మి మళ్లీ మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు.

అధికారులు ప్రజా సమస్యలను తెలుసుకొని క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రూపొందించారు అన్నారు.ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు మేలు కలిగించేలా సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని 2024 ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టేందుకు ప్రతి ఒక్కరు కలిషి చేయాలని కోరారు. ఒంటరిగానే ఎన్నికలకు వెళతామని ఎన్ని పార్టీలు కలిసి వచ్చిన తమ విజయాన్ని అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేశారు. గ్రూపు రాజకీయాలకు స్వస్తి పలికి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేస్తే తమ విజయం తథ్యమని అన్నారు. కార్యక్రమంలో ఆర్.ఐ శ్యామలా దేవి, ఎలక్షన్ డి.టి కిషోర్, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్ లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రోజుల నుంచి ఇంటర్నెట్ బంద్

**ఇంఫాల్ :** హింసాత్మక ఘటనలతో ఈశాన్య రాష్ట్రం మణిపూర్ అట్టుడికిపోతోంది. రోజుకో దారుణమైన ఘటనతో వార్తల్లో నిలుస్తోంది. కొన్ని రోజుల క్రితం ఇద్దరు గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారానికి పాల్పడటం, స్వాతంత్ర్య సమరయోధుడి భార్యను సజీవ దహనం చేయడం లాంటి ఘటనలపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్రంలో చెలరేగిన ఈ హింసను కట్టడి చేయడంలో భాగంగా మణిపూర్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది. గత 80 రోజుల నుంచి మణిపూర్ లో అంతర్జాల సేవలు లేవు. ప్రస్తుతం ఉన్న రోజుల్లో ఇంటర్నెట్ లేకపోవడం అంటే.. ప్రపంచంలో, మన దేశంలో, రాష్ట్రంలో ఏం జరుగుతుందో కూడా తెలుసుకోలేని పరిస్థితి. అలాంటిది దాదాపు 3 నెలలుగా ఇంటర్నెట్ సేవలు లేకపోవడంతో చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారు అక్కడి ప్రజలు.ప్రస్తుతం మణిపూర్ లో పాఠశాలలు, విద్యా సంస్థలు కూడా తెరచుకోకపోవడంతో చాలా మంది విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారు. కరోనా సమయంలో ఆన్‌లైన్ చదువులకు విద్యార్థులంతా అలవాటు పడిపోయారు. కానీ అంతర్జాలం లేకపోవడంతో క్లాసులు వినలేని పరిస్థితి నెలకొంది. ఇంటర్నెట్ లేకపోవడంతో రోజువారీ జీవితంపై తీవ్ర ప్రభావం పడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. అంతర్జాలం లేకపోవడంతో ఆన్‌లైన్ లావాదేవీలు కూడా చేసుకోలేని పరిస్థితి. పెద్ద నోట్ల రద్దు తర్వాత దేశవ్యాప్తంగా యూపీఐ సేవలు గ్రామాల్లోకి కూడా విస్తరించాయి. ప్రస్తుతం ఇంటర్నెట్ లేకపోవడంతో ఈ-లావాదేవీలు చేసుకోలేని పరిస్థితి. అలాగే ఏటీఎంలు, బ్యాంకింగ్ సేవలకు కూడా ఇబ్బంది పడాల్సి వస్తోంది. 22,327 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం. 30 లక్షల మంది జనాభా. మూడు తెగల ప్రజలు. ఇదీ క్లుప్తంగా మణిపూర్. మణిపూర్ అంటే బంగారు భూమి అని అర్థం. ముత్యాల నేల అని కూడా అంటారు. అంత అందమైందీ ప్రాంతం. ఈ రాష్ట్రంలో మొత్తం 39 తెగలున్నాయి. వీరిలో హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు ఉన్నారు. ఇన్ని తెగలున్నప్పటికీ మెజార్టీ మాత్రం మైతేయి వర్గానిదే. 50%కిపైగా ఈ తెగ వాళ్లే ఉన్నారు. 43% మంది కుకీలు, నాగాలున్నారు. మైతేయిని మెజార్టీ కమ్యూనిటీ కాగా..కుకీలు, నాగాలు మైనార్టీలు. ఇప్పుడు గొడవ జరుగుతోంది మైతేయి, కుకీల మధ్య. మైతేయిలకు షెడ్యూల్ తెగ హోదా ఇవ్వాలని ఆ రాష్ట్ర హైకోర్టు ఎప్పుడైతే ప్రభుత్వానికి సూచించిందో అప్పటి నుంచి నిప్పు రాజుకుంది. అది క్రమంగా రాష్ట్రాన్ని మంటల్లోకి నెట్టేసింది.ఇప్పుడు ఎస్టీ హోదా అనేది కేవలం ఓ కారణమే అయినా...మైతేయిలకు, కుకీలకు ఎప్పటి నుంచో గొడవలు జరుగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా మైతేయి తెగ అధీనంలోనే రాష్ట్ర ప్రభుత్వం నడుస్తుందని కుకీలు చాలా గట్టిగా నమ్ముతున్నారు. ఇందులో నిజానిజాలెంత అన్నది పక్కన పెడితే వాళ్లలో ఈ ఆలోచన బలంగా నాటుకుపోయింది. తమపై వివక్ష చూపిస్తున్నారని మండిపడుతున్నారు కుకీలు. “మా భూములు బలవంతంగా లాక్కుంటున్నారు. మమ్మల్ని రాష్ట్రం నుంచి వెళ్లగొడుతున్నారు” అని పలు సందర్భాల్లో కుకీలు ఆందోళన వ్యక్తం చేశారు. కొండ ప్రాంతంలో కుకీలదే మెజార్టీ. అక్కడ మైతేయి వర్గ ఆధిపత్యాన్ని అసలు సహించరు కుకీలు. మైతేయిలకు ఎస్టీ హోదా వస్తే ఈ కొండ ప్రాంతాల్లోని భూములనూ కొనుగోలు చేసే అవకాశం లభిస్తుంది. అంటే తమ “ఉనికి” కోల్పోతామని కుకీలకు భయం పట్టుకుంది. ఈ భయం నుంచే ఘర్షణ మొదలైంది.

# వారానికి 3 రోజులు ఆఫీసుకు రండి...

**హైదరాబాద్ :** ఉద్యోగులు వారంలో కనీసం మూడు రోజులైనా ఆఫీసులకు రావాలని ఐటీ కంపెనీలు కోరుతున్నాయి. ఇండస్ట్రీ కష్టాల్లో ఉండటం, లాభదాయకత తగ్గడం, అట్రిషన్ రేటు పెరగడం, నియామకాలు తగ్గడమే ఇందుకు కారణాలు! ఆఫీసులకు రావడం వల్ల సహోద్యోగులు, యాజమాన్యంతో అనుబంధం పెరుగుతుందని కంపెనీలు చెబుతున్నాయి.తమ ఉద్యోగుల్లో సగం మంది వారంలో కనీసం రెండు రోజులు ఆఫీసులకు వస్తున్నారని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఎల్‌టీఐ మైండ్‌ట్రీ , విప్రో , పర్సిస్టెంట్ సిస్టమ్స్ వంటి కంపెనీలు చెబుతున్నాయి. కరోనా రావడంతో అందరి కన్నా ముందుగా వర్క్ ఫ్రమ్ హోమ్‌ను అందిపుచ్చుకున్నది ఐటీ ఇండస్ట్రీయే! దేశ విదేశాల్లో అన్ని కంపెనీలు డిజిటలైజేషన్ బాట పట్టడంతో వారికి డిమాండ్ పెరిగింది. ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేసి క్లైయింట్లకు అప్పగించాలని, కార్యాలయాలకు అద్దె, రవాణా, ఇతర ఖర్చులు మిగలడంతో వర్క్ ఫ్రమ్ హోమ్‌ను ఎక్కువగా ఎంకరేజ్ చేశారు. మహమ్మారి బాధ తప్పినా చాలా మంది ఆఫీసులకు రావడానికి ఇష్టపడటం లేదు.గతేడాది సెప్టెంబర్ నుంచి టీసీఎస్‌లో ఉద్యోగులు ఆఫీసులకు రావడం మొదలు పెట్టారు. ‘మా ఉద్యోగులు ఆఫీసులకు రావడం వేగవంతమైంది. మొత్తం వర్క్ ఫోర్స్‌లో 55 శాతం మంది వారంలో కనీసం మూడు రోజులు పంచ్ కొడుతున్నారు’ అని టీసీఎస్ చీఫ్ హెచ్‌ఆర్ మిలింద్ లక్కడ్ అన్నారు. ఈ ఏడాది చివరి వరకు 70-75 శాతం మంది ఆఫీసులకు వస్తారని హెచ్‌సీఎల్ టెక్ సీఈవో విజయ్ కుమార్ అంచనా వేస్తున్నారు. వారంలో తమకు నచ్చిన మూడు రోజుల్లో ఆఫీసుకు వచ్చేలా విప్రో ప్రోత్సహిస్తోంది. ‘మా ఉద్యోగుల్లో కనీసం 55 శాతం మంది వారంలో మూడు రోజులు ఆఫీసుకు వస్తున్నారు’ అని ఆ కంపెనీ ప్రతినిధి తెలిపారు.ఆఫీసులకు రావాలని చెప్పడంతో మహిళా ఉద్యోగుల్లో అట్రిషన్ రేటు పెరిగిందని టీసీఎస్ తెలిపింది. అయితే కచ్చితమైన రేటు వెల్లడించలేదు. కరోనా సమయంలో మహిళలు ఇంటికి అలవాటు పడటం, మరికొన్ని మార్పులు రావడం ఉద్యోగాలు మానేయడానికి కారణాలని లక్కడ్ పేర్కొన్నారు. గతేడాది 17.4 శాతంగా ఉన్న అట్రిషన్ రేటు ఈసారి 20.1 శాతానికి పెరిగిందని వెల్లడించారు. మొత్తం 614,795 మంది ఉద్యోగుల్లో 35.7 శాతం మంది మహిళలే ఉన్నారని వివరించారు.తమ ఉద్యోగుల్లో కనీసం 30-40 శాతం మంది ఆఫీసులకు వస్తున్నారని ఎల్‌టీఐ మైండ్‌ట్రీ సీఈవో దేబాశీష్ ఛటర్జీ తెలిపారు. నగరాన్ని బట్టి కొంత తేడా ఉందన్నారు. ఆఫీసులకు వచ్చి పనిచేయడంలో ఫ్లెక్సిబిలిటీ ఇస్తున్నామని పేర్కొన్నారు. క్లైయింట్లను బట్టి ఫ్లెక్లిబిలిటీ ఉంటుందన్నారు. ‘భారత్‌లో మాకు 20,000 వరకు ఉద్యోగులు ఉన్నారు. అందులో 11,000కు పైగా వారం ప్రాతిపదికన ఆఫీసుకు వస్తున్నారు’ అని పర్సిస్టెంట్ సిస్టమ్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సందీప్ కర్లా అన్నారు. కంఫర్ట్ జోన్ వదిలి వచ్చేందుకు కొందరు ఇష్టపడటం లేదని, ఆశావహ దృక్పథంతో వారికి నచ్చజెపుతున్నామని పేర్కొన్నారు.

# మార్కెట్‌లో చింతపండు పైపైకి

**హైదరాబాద్ :** సామాన్యులకు టమాటా, పచ్చి మిర్చి తర్వాత ఇప్పుడు చింతపండు షాకిస్తోంది. మార్కెట్ లో చింతపండు ధరలు భారీగా పెరిగాయి. టమాటా ధర కొండెక్కి కూర్చోవటంతో సామాన్యులు ప్రత్యామ్నాయంగా చింతపండును ఎక్కువగా వినియోగిస్తున్నారు. దీంతో ఇప్పుడు చింతపండు ధర కూడా చెట్టెక్కేస్తుంది. కిలో 120 రూపాయలు ఉన్న చింతపండు ధర అమాంతంగా పెరిగిపోయింది. ఇప్పుడు ఒక్కసారిగా రూ.170కి పెరిగింది. టమోటో ధర రూ.150. దాటుతుండడంతో చింతపండు వాడేందుకు వినియోగదారులు సిద్ధంగా ఉండడమే ధర పెరగడానికి కారణం అంటున్నారు మార్కెట్ విశ్లేషకులు. నెలకు ఒక కేజీ చింతపండు ఉపయోగపడుతుందని మధ్యతరగతి మహిళలు లెక్కలు వేస్తున్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు టమాటా కొనేందుకు ఇష్టపడక చింతపండును వినియోగిస్తున్నారు.గత నెలతో పోలిస్తే చింతపండు కిలోకు రూ.40-50 పెరిగింది. దీంతో ప్రస్తుతం వినియోగదారులు కిలో చింతపండుకు బదులు అర కేజీకి కొనుగోలు చేస్తున్నారు. చింతపండు ధరల పెరుగుదలకు టమోటా పెరుగుదలకు సంబంధం లేదు. చింతపండు సీజన్ అయిపోయింది. కానీ, దాని ధర పెరిగింది. ప్రతి సంవత్సరం చింతపండు దిగుబడి వస్తే కిలో 100 రూపాయలు వరకు పెరుగుతోంది. ఇప్పుడు కొత్త చింతపండు వచ్చే వరకు కాస్త పెంపు తప్పదని వ్యాపారులు చెబుతున్నారు.ఇదిలా ఉంటే, దేశవ్యాప్తంగా పెరిగిన టమాటా ధరలతో వింత వింత సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. టమాటా చోరీలు, తోటలో పడి పంటను ఎత్తుకెళ్తున్న దొంగలు వంటి వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇంకా కొన్ని చోట్ల టమాటాపై కొన్ని రకాల ఆఫర్లు కూడా ప్రకటిస్తున్నారు. మరికొన్ని చోట్ల టమాటా బండ్లకు పోలీసులతో సెక్యూరిటీ ఏర్పాటు చేస్తున్నారు. ఇలా టమాటాపై సోషల్ మీడియాలో మీమ్స్ కూడా విపరీతంగా హల్‌చల్ చేస్తున్నాయి.

# ఏపీలో మూతపడిన 118 స్కూళ్లు

**విశాఖపట్టణం** రాష్ట్రంలో పలు చోట్ల పల్లెబడులను జగన్ సర్కార్ మూసేసింది. 2023-24 విద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు తగ్గడమే అందుకు కారణం. దీంతో మూడో తరగతి, నాలుగో తరగతి, ఐదో తరగతులను ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల్లో విలీనం చేస్తున్నారు. 1, 2 తరగతుల్లో విద్యార్థుల చేరికలు తగ్గాయి. గతేడాది పదిమంది లోపు విద్యార్థులున్న బడుల్లో ఈ ఏడాది ఒక్కరూ చేరలేదు. ఉన్నవారు వేరే పాఠశాలలకు వెళ్లిపోవడంతో విద్యార్థులు లేరంటూ రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది 118 ప్రాథమిక పాఠశాలలను ప్రభుత్వం మూసేసింది. మరో 50 ఎయిడెడ్ పాఠశాలలకూ ఇదే దుస్థితి. తరగతుల విలీనాన్ని తల్లిదండ్రులు, విద్యార్థులతోపాటు 70 మంది అధికారపార్టీ ఎమ్మెల్యేలు సైతం వ్యతిరేకిస్తూ విద్యాశాఖ మంత్రి బొత్సకు లేఖలు రాశారు. కొన్నింటిని మినహాయించి మిగతావన్నీ విలీనం చేసేశారు.ప్రపంచబ్యాంకు రుణం కోసం మానవవనరుల వ్యయాన్ని తగ్గించుకుంటామన్న నిబంధనలో భాగంగా ఉపాధ్యాయుల సంఖ్యను తగ్గించుకునేందుకు పాఠశాలలను మూసేస్తున్నారు. విద్యాహక్కు చట్టానికి సైతం సవరణ చేసి కిలోమీటరు దూరంలో ఉండాల్సిన 3,4,5 తరగతులను మూడు కిలోమీటర్ల దూరం వరకు ఉండేలా సవరించారు. అంగన్‌వాడీ కేంద్రాలనూ కిలోమీటరు దూరంలో ఉండొచ్చని సవరించేశారు. దూరాబారం వెళ్లలేక విద్యార్థులు సగంలోనే చదువు మానేస్తున్నరు. గతేడాది రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1,73,416 మంది విద్యార్థులు చదువు మధ్యలోనే మానేశారు. వీరిలో వలసల కారణంగా 49,099 మంది విద్యార్థులు బడి మానేసి ఇళ్ల వద్ద ఉంటున్నారు.జాతీయ విద్యావిధానంలో భాగంగా రాష్ట్రంలో పాఠశాలల విలీనాన్ని చేపట్టామని, ఈ ప్రక్రియలో ఎక్కడైనా ఒక్క పాఠశాల మూతపడినా నాదే బాధ్యత అని 2022 జూన్ 28న అమ్మఒడి నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం జగన్ అన్నారు. కేవలం ఒకే ఒక్క హైస్కూలు విద్యార్థిని కోసం జపాన్‌లోని హక్కైడో ఉత్తర ద్వీపంలోని కమీ షిరాటకి రైల్వేస్టేషన్ మీదుగా రోజుకు రెండుసార్లు రైలు నడిపింది అక్కడి ప్రభుత్వం. ఒక్క విద్యార్థి కోసం మూడేళ్లు ఇలాగే కొనసాగించారు.

# వనమాపై అనర్హత వేటు

పిటిషన్ లో పేర్కొని, ఎమ్మెల్యేను అనర్హుడిగా ప్రకటించాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. దీంతో తనకు వ్యతిరేకంగా దాఖలైన ఎన్నికల పిటిషన్ లోని పలు పిటీషన్లను తొలగించాలని కోరుతూ చేసిన మధ్యంతర దరఖాస్తులు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభిషేక్ రెడ్డి మార్చి 14వ తేదీన తోసిపుచ్చారు. అపై కేసును విచారించి తీర్పు రిజర్వ్ చేసి నేడు సంచలన తీర్పును వెల్లడించారు.ఈ క్రమంలో ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు ధర్మాసనం వనమా ఎన్నిక చెల్లదని సంచలన తీర్పును వెల్లడించింది. వనమా వెంకటేశ్వరరావుకు 5 లక్షలు జరిమానాతో పాటుగా అనర్హుడిగా ప్రకటించిన హైకోర్టు, జలగం వెంకట్రావు ను ఎమ్మెల్యేగా ప్రకటించింది. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 లోని నిబంధనల ప్రకారం వనమా వెంకటేశ్వరరావు పై వ్యతిరేకంగా వచ్చిన నేపథ్యంలో, అనర్హత వేటు పడిన నాటి నుండి ఆరేళ్లపాటు ఆయన ఎన్నికలలో పోటీ చేసేందుకు అనర్హులవుతారు.

## విజయవంతంగా 5వ కక్ష్యలోకి చంద్రయాన్ - 3

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ప్రయోగం చంద్రయాన్-3 విజయం దిశగా సాగుతోంది. చంద్రయాన్-3 వ్యోమనౌక తన లక్ష్యం దిశగా మంగళవారం మరో ముందడుగు వేసింది. ఇప్పటి వరకు నాలుగో కక్ష్యలో భూమి చుట్టూ తిరిగిన ఈ వ్యోమనౌకకు సంబంధించిన ఐదో కక్ష్య పెంపును ఇస్రో మంగళవారం విజయవంతంగా నిర్వహించింది. బెంగళూరులోని ఇస్రో టెలిమెట్రీ, ట్రాకింగ్ అండ్ కమాండ్ నెట్‌వర్క్ నుంచి ఈ విన్యాసాన్ని చేపట్టింది. దీంతో చంద్రయాన్ ఇప్పుడు 127609 కిలోమీటర్లు %శ% 236 కి.మీ దూరంలోని కక్ష్యలోకి చేరుకునే అవకాశం ఉందని ఇస్రో వెల్లడించింది. కాగా, భూమి చుట్టూ తిరిగే విషయంలో చంద్రయాన్-3 కి సంబంధించి ఇది చివరి కక్ష్య కావడం గమనార్హం. దీని తర్వాత వ్యోమనౌక చంద్రుడి కక్ష్యలోకి ప్రవేశిస్తుంది. ఆగస్టు 1న చంద్రుడి కక్ష్యలోకి వ్యోమనౌకను ప్రవేశపెట్టనున్నట్లు ఇస్రో తెలిపింది. కాగా, జులై 14న ఈ వ్యోమనౌకను ఎల్వీఎం3-ఎం4 రాకెట్ ద్వారా విజయవంతంగా భూకక్ష్యలోకి ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. మరుసటి రోజు తొలిసారిగా దీని కక్ష్యను పెంచారు. ఇప్పటి వరకు దశలవారీగా ఐదు సార్లు కక్ష్యలను పెంచి.. చంద్రయాన్-3ని చంద్రుడికి దగ్గర చేస్తున్నారు. ఐదో భూకక్ష్య పూర్తయిన తర్వాత ఈ వ్యోమనౌక చంద్రుడి కక్ష్యలోకి వెళ్తుంది. ఇక అంతా సాజావుగా సాగితే ఆగస్టు 23న సాయంత్రం చంద్రుడిపై చంద్రయాన్-3 ల్యాండర్ అడుగుపెడుతుంది. దీంతో ప్రయోగం విజయవంతమైనట్లవుతుంది.

# ఈసారి ఇంకో సున్నా పెరిగింది

ఒక ఎకరా అమ్మితే ఆంధ్రాలో 100 ఎకరాలు కొనే పరిస్థితి వచ్చిందన్నారు. దీనికి కారణం ఎవరంటూ ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. అయితే గతంలోనూ చంద్రబాబు భూముల రేట్లపై కీలక వ్యాఖ్యలు చేయగా వాటిపై రెండు రాష్ట్రాల నేతల మధ్య మాటల యుద్ధం జరిగిన విషయం తెలిసిందే. హైదరాబాద్ ఎంత అభివృద్ధి చెందిందో చెప్పే క్రమంలో సీఎం కేసీఆర్‌తో పాటు మిగతా తెలంగాణ నాయకులు బాబు మాటలు ఉటంకిస్తే వాటిని ఏపీ నేతలు తీవ్రంగా ఖండించారు. ఇక ఏపీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అయితే విశాఖపట్నంలో ఒక ఎకరం భూమిని అమ్మితే తెలంగాణలో ఏకంగా 150 ఎకరాల స్థలం కొనొచ్చంటూ కౌంటర్ వేశారు. హైదరాబాద్ దాటితే తెలంగాణలో భూములకు ఎక్కడ విలువుందంటూ ఎద్దేవా చేశారు. కాగా ఇప్పుడు మళ్లీ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు రెండు రాష్ట్రాల్లో ఎలాంటి దుమారం లేపనున్నాయో చూడాలి.మరోవైపు ఏపీ సీఎం జగన్ మీద తీవ్ర విమర్శలు చేశారు చంద్రబాబు. ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏదంటే ఏం చెప్పాలో తెలియని దుస్థితిలో విద్యార్థులు ఉన్నారని చంద్రబాబు విరుచుకుపడ్డారు. అమరావతి రైతులపై జగన్?కు ఎందుకు కక్ష అంటూ నిలదీశారు. రాజధాని రైతుల భూమిని వేరొకరికి దానం చేసిన జగన్ దాన కర్ణుడా అంటూ ఎద్దేవా చేశారు. అంత దానం చేసే గుణమే ఉంటే జగన్ తన సొంత భూమిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరోవైపు రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బాబు ఆవేదన వ్యక్తం చేశారు. జగన్?కు వ్యవసాయంపై అవగాహన లేదన్న చంద్రబాబు గోదావరి జిల్లాలు మొదలు రాయలసీమ వరకు ఒక్క రైతైనా బాగున్నాడా అంటూ నిలదీశారు. జగన్ పాలనలో పుష్కలంగా సాగవుతున్న ఏకైక పంట గంజాయి అంటూ చంద్రబాబు ఎద్దేవా చేశారు.

# ఆరోగ్యం బాగున్నన్ని రోజులే.. కొంచెం కిందామీదైన అంతే

అనిల్‌కుమార్‌రెడ్డి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న వేళ కేసీఆర్ ఈ కామెంట్లు చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ సీఎం కేసీఆర్ ఇలాంటి వ్యాఖ్యలు చేయటం పట్ల శ్రేణుల్లో సర్వత్రా ఆసక్తినెలకొంది. కేసీఆర్ ఇలా ఎందుకు అంటున్నారు వచ్చే ఎన్నికల్లో సీఎం బాధ్యతలు కేటీఆర్‌కు అప్పజెప్పి రెస్ట్ తీసుకుంటారా అన్న చర్చ సాగుతోంది.

### అధికారం వదిలేసుకుంటారా.?

వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అనే బీఆర్ఎస్ సర్కారు పాలసీ అని కేసీఆర్ చెప్పుకొచ్చారు. ఈ విషయానికి సంబంధించి కొందరు తెలిసీ తెలియక మాట్లాడుతున్నారని వాటిని తాను పట్టించుకోనన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో ఈ పథకం నిలబడాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాలు, అన్నదాతల బాధలు తొలగిపోయి అందరూ బాగుండాలని కోరుకున్నారు. భూముల డిజిటలైజేషన్ కోసం తెచ్చిన ధరణి అనే బృహత్తర కార్యక్రమాన్ని సమస్యగా చిత్రీకరించేందుకు కొన్ని విపక్షాలు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ధరణి పథకం వల్ల భూముల మీద యజమానులకు సంపూర్ణ అధికారం వచ్చిందన్న కేసీఆర్ ఈ అధికారాన్ని తమ వద్దే పెట్టుకుంటారా? లేక వదిలేసుకుంటారా? అనేది తామే నిర్ణయించుకోవాలని కేసీఆర్ చెప్పుకొచ్చారు.

### అప్పటివరకు కొనసాగిస్తాం

విద్యుత్ అంశంపై ప్రతి విషయాన్ని లోతుగా ఆలోచించిన తర్వాతే తొమ్మిదేళ్లుగా అమలు చేస్తున్నామని కేసీఆర్ చెప్పుకొచ్చారు. 3 గంటల కరెంటు అంటే రైతులు తిడుతున్నారని చెప్పుకొచ్చారు. రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్, ధాన్యం కొనుగోలు అంశంపై ఆర్థికవేత్తలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నా గ్రామీణ ప్రాంతాలు కుదుటపడే వరకు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. దీంతో ఆర్థికాభివృద్ధి జరిగి తెలంగాణ అన్ని రంగాల్లోనూ అగ్రస్థానానికి చేరుతుందని కేసీఆర్ చెప్పుకొచ్చారు. పిటిషన్ కు అర్హత లేదని పిటిషన్ కు కొట్టివేయాలని శ్రీనివాస్ గౌడ్ వేసిన పిటిషన్ పై గతంలోనే వాదనలు పూర్తయ్యాయి. తాజాగా శ్రీనివాస్ గౌడ్ వేసిన పిటిషన్ కొట్టివేస్తూ తీర్పు ఇచ్చింది. రాఘవేంద్ర రాజు వేసిన పిటిషన్ ను అనుమతించింది హైకోర్టు. అఫిడవిట్‌లో తప్పులు ఉన్న కారణంగా కొత్తగూడెం ఎమ్మెల్యేపై అనర్హతా వేటు వేసిన రోజే.. శ్రీనివాస్ గౌడ్ వ్యవహారంలోనూ హైకోర్టు ఆయన అఫిడవిట్ వ్యవహారంలో విచారణకు అంగీకరించడం కలకలంరేపుతోంది. 2018 ముందస్తు ఎన్నికల సమయంలో మహబూబ్ నగర్ నుంచి పోటీ చేసిన శ్రీనివాస్ గౌడ్ ఆ సమయంలో నామినేషన్ తో పాటు, అఫిడవిట్ దాఖలు చేశారు.దానిని ఎన్నికల సంఘం వెబ్ సైట్ లోనూ పొందుపరిచారు. తొలి దశలో జరిగిన ఎన్నికలు కావడంతో దాదాపు రెండు నెలల తర్వాత కౌంటింగ్ నిర్వహించారు.కాకపోతే కౌంటింగ్ కు రెండు రోజులు ముందు వెబ్ సైట్ లో శ్రీనివాస్ గౌడ్ కు చెందిన కొత్త అఫిడవిట్ కనిపించింది. పాత అఫిడవిట్ ను తొలగించి, కొత్తది వెబ్ సైట్ లో పొందుపరచడం తో వివాదం మొదలైంది.ఒకసారి నామినేషన్ ఆమోదం పొందిన తర్వాత అఫిడవిట్ ను తొలగించడం సాధ్యం అయ్యేపని కాదు. దీనికి ఎన్నికల సంఘం అధికారులు తగిన విధంగా సహకరిస్తే తప్ప ఈ వ్యవహారంపై కొంతమంది కేంద్ర ఎన్నికల సంఘానికి రాఘవేందర్ రాజు ఫిర్యాదు చేశారు.దీంతో రంగంలోకి దిగిన కేంద్ర ఎన్నికల సంఘం విచారణ జరుపుతోంది. ఈ మధ్యలో ఈ అంశంపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసేందుకు ఢిల్లీ వెళ్లి రాఘవేంద్ర రాజును తెలంగాణ పోలీసులు మంత్రి శ్రీనివాస్ గౌడ్ హత్యకు కుట్ర చేశారని ఆరోపిస్తూ అరెస్ట్ చేశారు. వారిపై సంచలన ఆరోపణలు చేశారు. పదిహేను కోట్లసుపారీతో మంత్రిని హత్య చేయాలనుకున్నారని తేల్చారు. అయితే ఎలాంటి సాక్ష్యాలను చూపించలేకపోయారన్న విమర్శలు ఎదుర్కొంటున్నారు. మంత్రి ఎన్నికపై పోరాడుతున్నందునే తనపై తప్పుడు కేసులు పెట్టారని రాఘవేందర్ రాజు ఆరోపిస్తున్నారు. మొత్తంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ అఫిడవిట్ మార్పు వ్యవహారం.. సంచలనంగా మారే అవకాశాలు ఉన్నాయి.

## టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చడమే అభివృద్ధా.?

ఇంతకాలం దోచుకుతిన్నది చాలక ఎన్నికలకు మూడు నెలల ముందు పథకాలకు అప్పులు కావాలని కేంద్రం వద్ద కొత్త డ్రామాకు తెర లేపుతున్నడు.మరో లక్ష కోట్ల అప్పులకు తంటాలు పడే కేసీఆర్ గారు తెచ్చిన 5 లక్షల కోట్ల అప్పులతో రుణమాఫీ కింద 21 వేల కోట్లు ఎందుకు మాఫీ చేయలే.? 12 లక్షల మంది పక్కా ఇండ్లకు దరఖాస్తు పెట్టుకుంటే ఎందుకు కట్టలే.?దళితులకు 3 ఎకరాల భూమి ఎందుకు కొనియ్యలే.? ఫీజు రీయింబర్స్‌మెంచ్ కింద చెల్లించాల్సిన 5 వేల కోట్లు ఎందుకు చెల్లించలే.? 20 వేల కోట్లతో ఉచిత ఎరువులు ఎందుకు కొనలే.? 50 లక్షల మంది నిరుద్యోగులకు రూ.3016 నిరుద్యోగ భృతి ఎందుకు ఇవ్వలే.? కాంట్రాక్టర్లకు 37 వేల కోట్ల బిల్లులు ఎందుకు విడుదల చేయలే? అభివృద్ధి కోసమే అప్పులు చేసే మీరు.. తెచ్చిన అప్పులన్నీ ఎక్కడ పెట్టారు.? మీ అభివృద్ధి ఎక్కడ ? టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చడమేనా మీరు చెప్పే అభివృద్ధి.? చేసిన అప్పులను సొంత ఖజానాకు మళ్లించి, రాష్ట్ర సంపదను విలాసాలకు వాడుకుంటూ ఒక్కో నెత్తిపై 2 లక్షల అప్పు పెట్టిన మీకు బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయి." అని షర్మిల మండిపడ్డారు.

# శ్రీనివాస్ గౌడ్‌కు చుక్కెదురు

ఈ పరిస్థితిని గమనించిన ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ అసోసియేషన్ మరియు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ .. కారుణ్య నియామకం ద్వారా నియమకాలు పొందిన ఉద్యోగులకు తెలుగు టైప్ రైటింగ్ పరీక్షను మినహాయించాలని సీఎం వైఎస్ జగన్ ను కోరాయి. దీంతో ప్రభుత్వం వీరి అభ్యర్థనను పరిశీలించి కారుణ్య నియామకం ద్వారా నియమితులైన ఉద్యోగులకు తెలుగు / ఇంగ్లీష్ టైప్ రైటింగ్ పరీక్ష మినహాయిస్తూ జీవో ఎంఎస్ నెంబర్ 69 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. ఎంతోకాలంగా ఇబ్బంది పడుతున్న కారుణ్య నియామక ఉద్యోగుల సమస్యను పరిష్కరించిన సీఎం వైఎస్ జగన్ కు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డికి, జీఏడీ అధికారులకు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ అసోసియేషన్ తరపున అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో పలు ఉద్యోగ సమస్యలకు పరిష్కారాలు చూపిస్తున్న ప్రభుత్వం మరోసారి వారికి అండగా నిలిచిందన్నారు.

# ఈసారి ఇంకో సున్నా పెరిగింది

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భజన చట్టంలోని అంశాలను నేరవేర్చిన అంశంపై టీడీపీ ఎంపీలు పార్లమెంట్ లో అడిగిన ప్రశ్నలకు కేంద్రమంత్రి నిత్యానందరాయ్ లిఖితపూర్వక సమాధానాలు ఇచ్చారు. మౌలిక వసతుల ప్రాజెక్టులు, ఉన్నత విద్యాసంస్థలు దీర్ఘకాలిక ప్రాజెక్టులని వాటికి నిధులు ప్రతీ ఏడాది కేటాయిస్తామన్నారు. ఒక్క సారిగా నిధులు కేటాయించబోమని ఆయన చెప్పారు. రూ.106 కోట్లతో సౌత్ కోస్ట్ రైల్వేజోన్ కార్యాలయం నిర్మిస్తామని స్పష్టం చేశారు. ఇందుకోసం 2023-24లో రూ.10కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. దుగరాజపట్నం పోర్టు ఏర్పాటు ప్రతిపాదన ఆచరణ సాధ్యం కాలేదన్నారు. సమీప పోర్టుల నుంచి ఉన్న తీవ్ర పోటీ వల్ల ఇది ఆచరణ సాధ్యం కాలేదన్నారు.

### కడప స్టీల్ ప్లాంట్ సాధ్యం కాదన్న కేంద్రం

రామాయపట్నం పోర్టును అభివృద్ధి చేయాలని ఏపీ ప్రభుత్వం సూచించిందన్నారు. రామాయపట్నం నాన్- మేజర్ పోర్టుగా ఇప్పటికే నోటిఫై చేశారన్న కేంద్రం రామాయపట్నం మైనర్ పోర్టును డి-నోటిఫై చేయాలని ఏపీకి చెప్పామని కేంద్రం వెల్లడించింది. రామాయపట్నం వద్దంటే మేజర్‌పోర్టుకు మరో ప్రదేశం గుర్తించాలని కేంద్రం సూచించింది. కడప జిల్లాలో స్టీల్‌ప్లాంట్ సాంకేతికంగా, ఆర్థికంగా లాభదాయకం కాదని నిపుణుల బృందం అధ్యయనంలో తేలిందన్నారు. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు ఉక్కుశాఖ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసిందని నివేదిక అనుకూలంగా రాలేదన్నారు. విభజన సమస్యలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే పరిష్కరించుకోవచ్చని, తాము మధ్యవర్తిగా మాత్రమే వ్యవహరిస్తామని కేంద్ర హోంశాఖ మరోసారి స్పష్టం చేసింది.

### విభజన సాయం కింద ఏపీకి రూ. 21,154 కోట్లు

వర్సిటీలు, పోలవరం, రాజధానికి రూ. 21,154 కోట్లు ఇచ్చామని కేంద్రం స్పష్టం చేసింది. ఐఐటీకి రూ.1,022 కోట్లు, ఐసర్‌కు రూ.1,184 కోట్లు విడుదల చేశామని నివేదికలో పేర్కొంది. ఎయిమ్స్‌కు రూ.1,319 కోట్లు, గిరిజన వర్సిటీకి రూ.24కోట్లు, వ్యవసాయ వర్సిటీకి రూ.135 కోట్లు, రాజధాని నిర్మాణానికి రూ.2,500 కోట్లు, పోలవరానికి రూ.14,969 కోట్లు విడుదల చేశామని స్పష్టం చేసింది. రెండు రాష్ట్రాల మధ్య విభజన చట్టంలోని పెండింగ్ అంశాలు పరిష్కారం కోసం సమయానుకూలంగా హోం శాఖ సమీక్షిస్తుందని కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాలు ఏపీ తెలంగాణ ప్రభుత్వాల ప్రతినిధులతో 31 సమావేశాలు సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరిగిందని కేంద్ర మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014లో పొందుపరిచిన అనేక అంశాలు అమలు చేశారని, మరికొన్ని ప్రాజక్టులు వివిధ దశల్లో ఉంది' అని కేంద్ర హోం శాఖ పార్లమెంట్‌కు నివేదించింది.

### కేంద్రం సమాధానంతో ఏపీకి పెద్దగా ప్రయోజనం లేదనే అభిప్రాయం

కేంద్రం సమాధానంతో ఏపీకి కొత్తగా ఇచ్చినవి, ఇవ్వాల్సిన ఏవీ లేవని చెప్పినట్లయిందన్న అభిప్రాయం వినిపిస్తోంది. అలాగే రెండు రాష్ట్రాల మధ్య పరిష్కారం కాకుండా ఉండిపోయిన సమస్యలు ఉన్నాయి. వాటిని రాష్ట్రాలే పరిష్కరించుకోవాలని చెప్పడం ద్వారా.. ఆ సమస్యల విషయంలో చేతులెత్తేసిందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# ఉచిత విద్యుత్ మా పేటెంట్

వినూత్న పంథాను ఎంచుకుంది. కొత్తగా సెల్ఫీ విత్ కాంగ్రెస్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. కాంగ్రెస్ చేసిన అభివృద్ధి పనులు, ప్రాజెక్టులతో సెల్ఫీ దిగి వాటిని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌పై పోస్ట్ చేయడం ద్వారా వాటి గురించి ప్రజలకు వివరించేలా ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసింది.సెల్ఫీ విత్ కాంగ్రెస్ డెవలప్మెంట్ కార్యక్రమంలో రాష్ట్రంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తా పాల్గొంటారు. వారందరినీ భాగస్వామ్యులను చేశారు. వాట్సాప్ డీపీల్లో ఆ ఫోటోలు పెట్టుకుని విస్తృత ప్రచారం చేస్తారు.ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో మల్లు భట్టి విక్రమార్క, మధుయాష్కి గౌడ్, దామోదర రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి.. ఉచిత విద్యుత్ ఫైలుపై సంతకం చేస్తోన్న ఫోటోతో వారంతా సెల్ఫీ దిగారు.

అనంతరం వారు విలేటకరులతో మాట్లాడారు. ఉచిత విద్యుత్‌ను తీసుకొచ్చింది తామేనంటూ బీఆర్ఎస్ చేస్తోన్న ప్రచారాన్ని తిప్పి కొడతామని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు.ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజునే ఉచిత కరెంట్ ఫైల్‌పై వైఎస్సార్ తొలి సంతకం చేశారని గుర్తు చేశారు. జాతీయ, ప్రాంతీయ పార్టీలు ఆలోచన చేయని రోజుల్లోనే అప్పటి పీసీసీ అధ్యక్షుడిగా వైఎస్సార్, కాంగ్రెస్ మేనిఫెస్టో ఛైర్మన్‌గా చక్రపాణి ఉచిత విద్యుత్‌ను ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చారని అన్నారు.వ్యవసాయం, నీటిపారుదల అనే అంశం కింద రైతులకు ఉచిత విద్యుత్, విద్యుత్ బకాయిల మాఫీ, విద్యుత్ కనెక్షన్ల కోసం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ తమ ప్రభుత్వం ఏర్పడిన తరువాత 100 రోజుల్లో పరిష్కరిస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు. కొత్త దరఖాస్తులను 30 రోజులలో పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను యంత్రాలను ప్రవేశపెట్టడం, యంత్రాల నిర్వహణలో రైతుకు తగిన శిక్షణ ఇవ్వడం, వారి పనిముట్లను మెరుగుపరచడం, భూసార పరీక్షలు నిర్వహించడం, పంట మార్పులపై ఎప్పటికప్పుడు సరైన సలహాలు ఇవ్వడం, మేలు రకం విత్తనాలు, పురుగు మందులు సమకూర్చడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం, కల్తీదారులను కఠినంగా శిక్షించడం తదితర అంశాలను అప్పటి మేనిఫెస్టోలో పొందుపరిచామని తెలిపారు.ఉచిత కరెంటకు 1999 నుంచి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, ఇప్పుడు, ఎప్పుడు, ఎల్లప్పుడూ దీన్నీ కొనసాగించి తీరుతామని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. 24 గంటల పాటు ఉచితంగా నాణ్యమైన విద్యుత్ అందిస్తామని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కట్టిన పవర్ ప్రాజెక్టు కంటిన్యూ చేయడం వల్లనే ఇప్పుడు విద్యుత్ కోతలు లేవని వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి సొమ్ముతో ప్రచార ఆర్భాటం చేస్తూ.. సోషల్ మీడియాలో తప్పుడు కథనాలను ప్రసారం చేస్తోందంటూ మండిపడ్డారు. తెలంగాణ సమాజాన్ని పక్కదోవ పట్టించే విధంగా తప్పుడు ప్రచారం చేయిస్తున్న సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్ రావుకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

ఒక్కో రాష్ట్రానికి ఒక్కో అవసరాలు ఉంటాయని, ఆ రాష్ట్ర అవసరాలు ఆదాయ వనరులను బట్టి మేనిఫెస్టో ఉంటుందని కాంగ్రెస్ నాయకులు వ్యాఖ్యానించారు. ఉచిత కరెంట్‌ను చత్తీస్‌గఢ్‌లో ఎందుకు ఇవ్వట్లేదనడం పిచ్చి ముదిరి మాట్లాడినట్టుగా ఉందని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. హైదరాబాద్‌లో మెట్రో రైలు తామే తెచ్చామని.. మెట్రో ఎక్కి సెల్ఫీ తీసి దాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తామని, మెట్రో చార్జీల పెంపుదలపై ప్రజల్లోకి వెళతామని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు ఔటర్ రింగ్ రోడ్డు, అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్, ఈసీఐఎల్, బీహెచ్ఇఎల్, బీడీఎల్, మంచినీటి సరఫరా.. ఇలా ప్రతి అభివృద్ధిని సెల్ఫీ విత్ కాంగ్రెస్‌తో ప్రజల ముందుకు తీసుకు వెళతామని అన్నారు.

తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, అసమర్థ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను నేరుగా తెలుసుకొని తెలంగాణను రక్షించడానికి ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు భట్టి విక్రమార్క పాదయాత్ర చేశారని మధుయాష్కీ గౌడ్ ప్రశంసించారు. ఉచిత విద్యుత్‌ను తీసుకురావడంలో వైఎస్సార్‌తో అవినాభావ సంబంధం ఉన్న భట్టి విక్రమార్క ప్రమేయం కూడా ఉందని వివరించారు. 16,000 కోట్ల మిగులు బడ్జెట్‌తో ఏర్పాటైన తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్‌దేనంటూ మండిపడ్డారు.

వరంగల్ డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ వ్యవసాయం, రైతులకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏం చేస్తుందో వివరించారని, అదే పార్టీ విధానమని అన్నారు. తమ ప్రభుత్వం నిర్మించిన శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు లక్షల ఎకరాల సశ్యశ్యామలం చేసిందని మధు యాష్కీ అన్నారు. 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిజామాబాద్‌లో ప్రాజెక్టు వద్ద సంబరాలు నిర్వహిస్తామని ప్రకటించారు. గ్రావిటీ ద్వారా దిగువకు నీళ్లు వచ్చే విధంగా రూపొందించిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును పక్కనపెట్టి కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ కట్టారని ఆరోపించారు.

# ఇలాంటి విపక్షం నెవ్వర్ బిఫోర్

దేశం పేరును ఉపయోగించి ప్రజలను తప్పుదోవ పట్టించలేరు' అని ప్రధాని మాటలను ఉటంకిస్తూ రవిశంకర్ ప్రసాద్ అన్నారు.మణిపూర్ హింసాకాండపై ప్రధాని ప్రకటన చేయాలని గత మూడు రోజుల నుంచి విపక్ష పార్టీలు పార్లమెంట్‌ను స్తంభింపజేయడంతో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఓటమి, నిరాశ, నిస్సహాయంతో అలసిపోయిన ప్రతిపక్షాలకు మోదీని వ్యతిరేకించటం ఒకటే ఎజెండా పెట్టుకున్నాయని అభివర్ణించారు. ప్రతిపక్షంగా ఉండేందుకు వారు నిర్ణయించుకున్నారని వారి ప్రవర్తన తెలియజేస్తోందని ప్రధాని మోదీ అన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజల మద్దతుతో బీజేపీ సులువుగా మళ్లీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మణిపూర్‌పై వివాదంతో పార్లమెంట్‌లో కీలక చట్టాన్ని ప్రవేశపెట్టాలని భావించిన కేంద్రం వ్యూహానికి ఎదురుదెబ్బ తగిలింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభానికి ముందురోజు మణిపూర్ భయానక వీడియో వెలుగులోకి వచ్చింది. దీంతో గత గురువారం వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి ఉభయ సభలు పెద్దగా పని లేకుండానే పదే పదే వాయిదాపడుతూనే ఉన్నాయి. ఈ వీడియో బయటకు వచ్చిన తర్వాత మణిపూర్ హింసపై మోదీ మొదటిసారి నోరు విప్పారు. దోషులను వదిలిపెట్టమని, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పిన ప్రధాని.. మణిపూర్ ఆడబిడ్డలకు జరిగిన దానిని ఎప్పటికీ క్షమించలేమని ఆయన అన్నారు. అయితే, విపక్షాలు మాత్రం మోదీ ప్రకటనపై సంతృప్తి చెందలేదు. దీనిపై ఉభయ సభల్లోనూ ప్రధాని మాట్లాడాల్సిందేనని పట్టుబట్టాయి. సోమవారం రాత్రి పార్లమెంట్ ముందు మౌన దీక్ష కొనసాగించాయి.

## పోలవరంపై ఏపీ ప్రభుత్వానికి తెలంగాణా లేఖ

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రాష్ట్రాలతో పాటుగా ఎగువన భారీ వర్షాలు కురవడంతో గోదావరి నదికి భారీగా వరద నీరు చేరుకుంటుంది. గోదావరి నుండి వెళ్తున్న వరద నీటి ప్రభావంతో పోలవరం వద్ద ఉధృతి బాగా పెరిగింది. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుపై ఏపీ ప్రభుత్వానికి లేఖ రాసింది. భారీ వర్షాలతో ఎగువ ప్రాంతాల నుంచి వరద వస్తున్న నేపథ్యంలో స్పిల్ వే గేట్లను పూర్తిగా తెరిచి ఉంచాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేసింది. గోదావరి కి వరద ముంచెత్తడంతో తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాలు ముంపుకు గురవుతున్నాయని పూర్తిస్థాయి అధ్యయనం చేసే వరకు నీటిని నిలువ చేయొద్దని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేస్తోంది.పోలవరం బ్యాక్ వాటర్ వల్ల భద్రాచలం పట్టణంతో పాటు పలు గ్రామాలకు ముంపు ప్రమాదం ఉందని పోలవరం ప్రాజెక్టు అథారిటీకి తెలంగాణ ప్రభుత్వం రాసిన లేఖలో పేర్కొంది. తెలంగాణలోని ప్రాంతాలకు ముంపు ప్రమాదం ఉన్న కారణంగా గోదావరి నుండి పోలవరం వస్తున్న వరదను వచ్చినట్టే వదిలేయాలని, నీటిని నిల్వ చేయొద్దని కోరింది. పోలవరం 48 గేట్లు, స్లూయిజ్ లను తెరిచే ఉంచాలని లేఖలో విజ్ఞప్తి చేసింది. 2022 జూలైలో వచ్చిన వరదల్లో పోలవరం బ్యాక్ వాటర్ వల్ల భద్రాచలం ప్రాంతం ముంపుకు గురైందని లేఖలో తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం బ్యాక్ వాటర్ ప్రభావిత ప్రాంతాలలో రక్షణ చర్యలు తీసుకునే వరకు గోదావరి వరద ప్రవాహాన్ని పూర్తిగా దిగువకు విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం తన లేఖలో కోరింది. రివర్స్ క్రాస్ సెక్షన్లను కొత్తగా సర్వే చేయించాలని పోలవరం ప్రాజెక్టు అథారిటీని కోరింది. ఈ మేరకు పోలవరం ప్రాజెక్టు అథారిటీ తో పాటు కేంద్ర జల సంఘానికి కూడా ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీధర్ లేఖ రాశారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని తాము ఈ విజ్ఞప్తిని చేస్తున్నామని లేఖ ద్వారా పేర్కొన్నారు.

# మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తి అరెస్ట్



కీసర ( ప్రశ్న న్యూస్) మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి,అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిని అరెస్ట్ చేసిన సంఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది కీసర మండల పరిధిలోని చీర్యాల గ్రామంలోఇల్లు అద్దెకు తీసుకొని మెడికల్ షాప్ నడిపిస్తున్నఆనంద్ అదే యజమాని కూతురు పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో అది గమనించిన బాలిక కుటుంబ సభ్యులు పోలీసులుకు పిర్యాదు చేసారు. సమాచారం అందుకున్న కీసర పోలీసులు నిందితుడు ఆనంద్ ను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు.

# విమానాశ్రయంలో బంగారం పట్టివేత

**రంగారెడ్డి** రంగారెడ్డిజిల్లా శంషాబాద్ విమానాశ్రయంలో సీఐఎస్ఎఫ్, కస్టమ్స్ అధికారులే తనిఖీలు నిర్వహించారు.

కస్టమ్స్ అధికారుల కళ్లు గప్పి తప్పించుకుని విమానాశ్రయం నుంచి బయటకు వచ్చిన స్మగ్లర్లను అధికారులు అదుపులోకి తీసుకన్నారు. ఎయిర్ పోర్ట్ లోని పార్కింగ్ స్థలంలో అనుమానం తో ఇద్దరు వ్యక్తులను సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకొని విచారించారు. ఇద్దరు ప్రయాణికుల లగేజీ బ్యాగులు తనిఖీ చేస్తే 45 లక్షల విలువ చేసే 700 గ్రాముల బంగారం గుట్టురట్టు అయింది. ఇద్దరు ప్రయాణికులు షేక్ చందు భాషా, షేక్ ఆరిఫ్ భాషాలను ను అదుపులోకి తీసుకొని కస్టమ్స్ అధికారులకు అప్పగించారు. నిందితులు కువైట్ నుండి ఇండిగో విమానంలో హైదరాబాద్ కు బంగారాన్ని తీసుకొచ్చినట్లుగా గుర్తించారు.

# వెయిట్ లిఫ్టింగ్ హాలు జలమయం

**సికింద్రాబాద్** జాతీయ,అంతర్జాతీయ క్రీడాకారుల స్థాయిలో క్రీడాకారులు సాధన చేసే ప్రదేశాలు తెలంగాణలో కరువయ్యాయి. నగర నడి బొడ్డున ఉన్న జింఖానా గ్రౌండ్ లోని వెయిట్ లిఫ్టింగ్ హాల్ లోని పరిస్థితి చూస్తే చాలు..మన ప్రభుత్వం క్రీడలకు ఎంత ప్రాధన్యత ఇస్తుందో అని. సోమవారం కురిసిన వర్షానికి హాల్ పైన ఉన్న రేకులు పగిలి వర్షపునీరు హాల్లో కి రావడంతో క్రీడాకారులు వర్షంలో తడుస్తూ సాధన చేయడం ఎంతో బాధాకరంగా ఉంది.

## భారీ వర్షాలకు తడిసిముద్దయిన ఏజెన్సీ ప్రాంతాలు

**ములుగు** జిల్లాలో గత వారం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు ఏజెన్సీ ప్రాంతం తడిసి ముద్దయింది. వరదల ధాటికి వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. ఏజెన్సీలోని లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి.

బోగుల వాగు ఉధృతంగా ప్రవహిస్తూ రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడిం ఏజెన్సీ గ్రామాలకు బయట ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ములుగు జిల్లా లో వర్షపాతం 128 మిమి వర్ష పాతం నమోదు..తాడ్వాయి మండలోని మేడారం దగ్గరున్న జంపన్న వాగు లోకి భారీగా చేరిన వర్షపు నీటి ప్రవాహానికి జంపన్నవాగు పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకున్న షాపులలోకి వరదనీరు చేరి వరదల్లో సామాను కొట్టుకు పోయాయి. తాడ్వాయి, మేడారం ప్రాంతంలో రైతులు పోసిన నారుమడులు కూడా కొట్టుకుపోయాయి.

మేడారంలో వరద నీటి ప్రవాహం పెరగడంతో మేడారానికి వచ్చే భక్తులను రావద్దని దేవాదాయశాఖ అధికారులు అప్రమత్తం చేశారు.లక్నవరం సరస్సు లోకి 28 అడుగులు కు చేరుకుంది.. బొగుల వాగు ఉద్రుతంగా ప్రవహిస్తుంది..2 రోజులు లో మత్తడి పడే అవకాశం ఉందని నీటి పారుదల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.రామప్ప సరస్సు లో 28 అడుగుల నీరు చేరడంతో చేపల వేటకు వెళ్ళి జనం.. ములుగు జిల్లా కలెక్టర్ జిల్లా ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉంది ఇప్పటికే గోదారి పరివాహక ప్రాంతాల్లో రెండు ఎండీ ఆర్ ఆఫ్ బృందాలను రంగంలో దించి సహాయక చర్యలు చేపట్టారు..

# నాంపల్లి దర్గా జలమయం

**హైదరాబాద్** చారిత్రాత్మక నాంపల్లి యూసుఫియన్ దర్గా లో వర్షపు నీరు నిండింది. భారీ వర్షానికి మోకాలు దాకా నీళ్లు రావడంతో భక్తులు నిర్వాహకులపై తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లే ఎప్పుడు లేని విధంగా వర్షం నీళ్ళు వచ్చాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భక్తుల నుండి కోట్ల రూపాయలు విరాళాలు పొందుతూ...కనీస వసతులు లేకపోవడం దారుణమని ఆవేదన చెందుతున్నారు. వక్ఫ్ బోర్డు నుంచి వచ్చిన నిధులు , భక్తుల విరాళాలు ఇలా కోట్ల రూపాయలు నిర్వహకులు మింగేస్తున్నారని ఆరోపించారు. కోట్ల రూపాయలు దండుకుంటున్న నిర్వాహకులు...ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహరిస్తున్నారని భక్తుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# స్టైలిష్ యాక్షన్ పార్టుతో వరుణ్‌తేజ్
## గాండీవధారి అర్జున టీజర్



మెగా హీరో వరుణ్‌తేజ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఈ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి గాండీవధారి అర్జున. ఈ చిత్రంలో ఏజెంట్ ఫేం సాక్షి వైద్య ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. 12 ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ మూవీకి సంబంధించి ఇప్పటికే మోషన్ పోస్టర్ విడుదల చేయగా.. నెట్టింట్లో వైరల్ అవుతోంది. మరోవైపు ఫస్ట్ లుక్ కూడా అందరినీ ఇంప్రెస్ చేస్తోంది. చాలా రోజుల తర్వాత ఈ మూవీకి సంబంధించిన ఇంట్రెస్టింగ్ అప్‌డేట్‌ను టీజర్ రూపంలో అందించారు మేకర్స్. టీజర్‌లో వచ్చే స్టైలిష్ హై ఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్ విజువల్స్ సినిమాకు హైలెట్‌గా నిలువబోతున్నాయని తెలుస్తోంది. ఈ చిత్రానికి ది ఘోస్ట్ ఫేం ప్రవీణ్ సత్తారు దర్శకత్వం వహిస్తున్నాడు. గాండీవధారి అర్జున మూవీని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నారు. యాక్షన్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. విమలారామన్, నాజర్, వినయ్ రాయ్ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. గాండీవధారి అర్జున ఆగస్టు 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. వరుణ్ తేజ్ మరోవైపు 13లో కూడా నటిస్తున్నాడు. వార్ డ్రామా నేపథ్యంలో పాన్ ఇండియా కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి శక్తి ప్రతాప్ సింగ్ హడ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ ఫైటర్ పైలట్‌గా నటిస్తుండగా.. మాజీ మిస్ యూనివర్స్ మానుషి ఛిల్లార్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది.

# విజయ్ సేతుపతి స్టైలిష్ ఎంట్రీ..
## జవాన్ తాజా లుక్ వైరల్




బాలీవుడ్ యాక్టర్ షారుఖ్ ఖాన్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం 'జవాన్' కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ (%ూశ్రీవవ%) దర్శకత్వం వహిస్తున్నాడు. లేడీ సూపర్ స్టార్ నయనతార ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ సేతుపతి కీలక పాత్ర పోషిస్తున్నాడు. జవాన్ నుంచి విజయ్ సేతుపతి క్యారెక్టర్‌ను పరిచయం చేస్తూ.. క్యాప్షన్‌తో తాజా లుక్ షేర్ చేశారు. బ్లాక్ స్టైలిష్ గాగుల్స్‌తో స్టైలిష్‌గా కనిపిస్తున్నాడు. ఇప్పుడీ లుక్ నెట్టింటిని షేక్ చేస్తోంది. మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన టైటిల్ అనౌన్స్‌మెంట టీజర్‌తోపాటు సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. జవాన్ ట్రైలర్‌లో షారుక్ ఖాన్ జవాన్‌లో కిల్లింగ్ యాక్టింగ్‌తో ఇరగదీయబోతున్నాడని, ఇంటెన్స్ యాక్షన్ పార్టు, స్టన్నింగ్ విజువల్స్‌తో సాగే చెబుతోంది. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో షారుఖ్ ఖాన్ ఈ చిత్రంలో తండ్రి, కొడుకుగా డ్యుయల్ రోల్‌లో కనిపించబోతున్నట్టు సమాచారం. జవాన్‌లో నయనతార ఇన్వెస్టిగేటివ్ ఆఫీసర్‌గా నటించనున్నట్టు సమాచారం. ఈ చిత్రంలో, ప్రియమణి, సన్యా మల్హోత్రా, సునీల్ గ్రోవర్ కీలక పాత్రలలో నటిస్తుండగా.. బాలీవుడ్ భామ దీపికా పదుకొనే అతిథి పాత్రలో కనిపించనుంది. జవాన్ సెప్టెంబర్ 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. హై ఆక్టేన్ యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీని షారుఖ్ ఖాన్ హోంబ్యానర్ రెడీ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై గౌరీఖాన్ తెరకెక్కిస్తోంది.



# వరుణ్‌తేజ్ జోడీగా..

తెలుగు తారాపథంలో దూసుకుపోతున్నది హర్యానా సుందరి మీనాక్షి చౌదరి. 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' చిత్రంతో తెలుగులో ఎంట్రీ ఇచ్చిన ఈ భామ 'ఖిలాడీ' 'హిట్-2' సినిమాలతో యువతరానికి చేరువైంది. చక్కటి అందం, అభినయం కలబోతగా ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. మహేష్‌బాబు తాజా చిత్రం 'గుంటూరు కారం' నుంచి పూజాహెగ్డే తప్పుకోవడంతో ఆ స్థానంలో నాయికగా అవకాశాన్ని సంపాదించుకొని ఒక్కసారిగా పరిశ్రమ దృష్టిని ఆకర్షించింది. తాజాగా ఈ భామ మరో భారీ చిత్రంలో అవకాశాన్ని చేజిక్కించుకుంది. వరుణ్‌తేజ్ కథానాయకుడిగా 'పలాస' ఫేమ్ కరుణకుమార్ దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించనుంది. ఈ నెల 27న ఈ చిత్రం లాంఛనంగా ప్రారంభం కానుంది. ఇందులో వరుణ్‌తేజ్ సరసన కథానాయికగా మీనాక్షి చౌదరిని ఎంపిక చేశారు. 1960 నేపథ్యంలో సాగే ఈ కథలో ఆమె పాత్ర అభినయ ప్రధానంగా సాగుతుందని చిత్రబృందం పేర్కొంది.

### స్టార్ నటి కారణంగా
# ఏడ్చేసిన సుధామూర్తి..!



ఇన్ఫోసిస్ కో-ఫౌండర్ నారాయణ మూర్తి భార్య సుధామూర్తి అందరికీ సుపరిచితులే. విద్యావేత్త, రచయిత, అంతకుమించి గొప్ప మానవతామూర్తిగా పేరు పొందారు. ప్రస్తుతం ఇన్ఫోసిస్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ గా కొనసాగుతున్నారు. కాగా, తాజాగా సుధామూర్తి.. ఓ నటి కారణంగా కన్నీరు పెట్టుకున్నారట. ఈ విషయాన్ని సుధామూర్తి ఇటీవలే ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఇంతకీ ఆ నటి ఎవరనుకుంటున్నారు..? బాలీవుడ్ స్టార్ అలియా భట్ అలియా కారణంగా సుధామూర్తి ఎందుకు కన్నీరు పెట్టుకున్నారంటే..? స్పై థ్రిల్లర్ నేపథ్యం లో 'రాజీ' చిత్రం తెరకెక్కిన విషయం తెలిసిందే. 2018లో విడుదలైన ఈ చిత్రంలో అలియా మనదేశం కోసం పనిచేసే గూఢచారి పాత్రలో ఒదిగిపోయింది. కాగా, ఈ చిత్రాన్ని చూసిన సుధామూర్తి.. అలియా నటనకు ఏడ్చేసినట్లు చెప్పారు. 'భావోద్వేగభరిత సన్నివేశాలు చూసి నేనెప్పుడూ కంటతడి పెట్టుకోలేదు. కానీ, 'రాజీ' చిత్రంలో అలియా నటనకు మాత్రం ఏడ్చేశాను' అంటూ చెప్పుకొచ్చారు. 'నేను థియేటర్ లో 1958లో తొలిసారి సినిమా చూశాను. అప్పటి నుంచి వైజయంతీమాలను అభిమానించడం ప్రారంభించా. దిలీప్ కుమార్, రాజేష్ ఖన్నా, హృతిక్ రోషన్ నుంచి షారుఖ్ ఖాన్, అమీర్ ఖాన్ వరకూ వివిధ దశల్లో వారి చిత్రాలను ఆస్వాదించాను. ఆయుష్మాన్ ఖురానా కూడా ఇష్టమే. నర్గిస్ నటననూ ఇష్టపడతా. ఈ తరంలో మాత్రం అలియా నటనను అభిమానిస్తా. నిజంగా తాను ఓ గొప్ప యాక్టర్' అంటూ సుధామూర్తి పేర్కొన్నారు. ఇక సినిమాలకు సంబంధించిన ఎడిటింగ్, సంగీతం గురించి తమ ఇంట్లో చర్చించుకుంటుంటామని సుధా మూర్తి ఈ సందర్భంగా తెలిపారు. ఇక 2018 లో విడుదలైన 'రాజీ' సినిమా.. ఏకంగా రూ.190 కోట్లు వసూలు చేసింది. అంతేకాకుండా 64వ ఫిల్మ్ ఫేర్ అవార్డుల్లో ఏకంగా 5 అవార్డులను సొంతం చేసుకుంది. అందులో ఉత్తమ నటి పురస్కారం ఒకటి. ఇక అలియా నటించిన తాజా చిత్రం 'రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహానీ' ఈ సినిమా ఈనెల 28న విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ చిత్రంలో రణ్ వీర్ సింగ్ హీరోగా నటించారు. కరణ్ జోహార్ దర్శకత్వం వహించారు.

# అరణ్య వీరుడి పరాక్రమం



సూర్య కథానాయకుడిగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ ఫాంటసీ చిత్రం 'కంగువ'. శివ దర్శకుడు. స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. దిశా పటానీ కథానాయిక. పాన్ ఇండియా మూవీగా పది భాషల్లో విడుదలకానుంది. ఆదివారం సూర్య పుట్టిన రోజును పురస్కరించుకొని టీజర్‌ను విడుదల చేశారు. అడవి నేపథ్యంలో చారిత్రక, ఫాంటసీ అంశాలతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో హీరో సూర్య అరణ్య వీరుడి పాత్రలో కనిపించనున్నారు. టీజర్ ఆసాంతం సూర్య పరాక్రమాలను ఆవిష్కరిస్తూ మాస్ అంశాలతో సాగింది. దేవిశ్రీప్రసాద్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ హైలైట్‌గా నిలిచింది. దాదాపు 300కోట్ల బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. సూర్య కెరీర్‌లోనే అత్యధిక వ్యయంతో నిర్మాణం జరుపుకుంటున్న చిత్రమిది కావడం విశేషం. అడవి నేపథ్యంలో అబ్బురపరిచే విజువల్స్‌తో సినిమా సరికొత్త అనుభూతిని పంచుతుందని చిత్ర బృందం పేర్కొంది. వచ్చే ఏడాది వేసవిలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: వెట్రి పళనిస్వామి, సంగీతం: దేవిశ్రీప్రసాద్.

### నితిన్ మాస్
# హంగామా



నితిన్ తాజా చిత్రానికి 'ఎక్స్‌ట్రా' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. 'ఆర్డినరీ మేన్' ఉపశీర్షిక. వక్కంతం వంశీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సుధాకర్ రెడ్డి, నిఖితా రెడ్డి నిర్మిస్తున్నారు. శ్రీలీల కథానాయిక. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. ఆదివారం ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఇందులో బాగా పెరిగిన జుట్టు, గుబురు గడ్డంతో నితిన్ సరికొత్త లుక్‌లో కనిపిస్తున్నారు. దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'క్యారెక్టర్ బేస్డ్ స్క్రిప్ట్ ఇది.

యాక్షన్, కామెడీ అంశాలతో ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతుంది. నితిన్ పాత్ర రెండు భిన్న కోణాల్లో మెప్పిస్తుంది. కథలోని మలుపులు ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేస్తాయి' అని చెప్పారు. అరవైశాతం చిత్రీకరణ పూర్తయిందని నిర్మాతలు పేర్కొన్నారు. ఈ చిత్రానికి హరీష్‌జైరాజ్ సంగీతాన్నందిస్తున్నారు. శ్రేష్ఠ్ మూవీస్, ఆదిత్యమూవీస్, రుచిర ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.

### తెలుగు వారు
# చాలా స్పెషల్



'సామజవరగమన' చిత్రం ద్వారా తెలుగులో అరంగేట్రం చేసింది మలయాళీ సుందరి రెబ్బా మోనికా జాన్. శ్రీవిష్ణు కథానాయకుడిగా రామ్ అబ్బరాజు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సందర్భంగా రెబ్బా మోనికా జాన్ మాట్లాడుతూ 'నేను మలయాళీ అయినా బెంగళూరులో పుట్టి పెరిగాను. మలయాళంలో నటించిన 'ఫొరెన్సిక్' చిత్రానికి మంచి పేరొచ్చింది. 'సామజవరగమన' వంటి కుటుంబ కథా చిత్రం ద్వారా తెలుగు తెరకు పరిచయం కావడం ఆనందంగా ఉంది. ఈ సినిమాలో సరయు అనే మధ్యతరగతి అమ్మాయిగా నా పాత్రకు మంచి గుర్తింపు లభించింది. దక్షిణాది భాషల్లో కొన్ని సినిమాల్లో నటించాను. తెలుగు ఇండస్ట్రీ మాత్రం నా హృదయానికి దగ్గరగా అనిపించింది. ఈ సినిమా సక్సెస్ టూర్ కోసం తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాలకు వెళ్లినప్పుడు అక్కడి ప్రజలు నాపట్ల ఎంతో ఆప్యాయత కనబరిచారు. తెలుగువారు చాలా ప్రత్యేకం అనే భావన కలిగింది. ప్రస్తుతం తెలుగులో కొన్ని స్క్రిప్ట్‌లు వింటున్నా' అని చెప్పింది.

# రణ్‌వీర్ సినిమాపై
# సెన్సార్ ఆగ్రహం



దాదాపు ఏడేళ్ల విరామం తర్వాత కరణ్‌జోహార్ దర్శకత్వం వహించిన చిత్రం 'రాఖీ ఔర్ రాణి కీ ప్రేమ్ కహానీ'. రణ్‌వీర్‌సింగ్, అలియాభట్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. అయితే ఈ సినిమాలో కొన్ని సంభాషణలు, సన్నివేశాలపై సెన్సార్ బోర్డ్ తీవ్ర అభ్యంతరం తెలిపింది. అశ్లీల పదాలతో పాటు రాజకీయ సంబంధమైన సంభాషణలను తొలగించాలని ఆదేశించింది. రవీంద్రనాథ్ ఠాగూర్‌కు సంబంధించిన ఓ సన్నివేశాన్ని పూర్తిగా తొలగించారని తెలిసింది. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేపథ్యంలో వచ్చే ఓ సుదీర్ఘమైన డైలాగ్‌ను కూడా మార్చాలని నిర్మాతలకు సూచించింది. ఓ మద్యపాన బ్రాండ్ పేరును ఉపయోగించడంతో పాటు మహిళల లోదుస్తుల గురించిన పదాల పట్ల సెన్సార్ బోర్డ్ ఆగ్రహం వ్యక్తం చేసింది. మహిళలను కించపరిచేలా ఆ పదాలు ఉన్నాయని వ్యాఖ్యానించింది. ఈ చిత్రంలో జయాబచ్చన్, షబానా ఆజ్మీ తదితరులు కీలక పాత్రలను పోషించారు.

ప్రజాప్రశ్న
హైదరాబాద్, బుధవారం 26, జూలై 2023

# ఇనుప స్తంభాల మధ్యలో "టీ" దుకాణం

## - పొంచి ఉన్న ప్రమాదం పట్టించుకోని అధికారులు

- డిప్యూటీ మేయర్ డివిజన్‌లో అధికారుల అలసత్వం
- కరెంటు స్తంభాల మధ్యలో టీ దుకాణం, ఎప్పుడు షాక్ కొడుతుందో తెలియదు
- ప్రమాదం జరిగినంక హడావుడి చేసే అధికారులు, పాలకులు ముందు చర్యలు తీసుకోరా.?



**తార్నాక (ప్రశ్న న్యూస్)** అసలే వర్షాకాలం భారీ వర్షాలతో నగర మొత్తం ముద్ద అవుతుంటే ఇనుప కరెంటు స్తంభాలు కరెంటు షాక్ తగిలి గతంలో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. పూర్తిగా ఇనుప స్తంభాలను తొలగించి సిమెంటు స్తంభాలను ఏర్పాటు చేయవలసిన విద్యుత్ శాఖ అధికారులు, ప్రభుత్వం అలసత్వం వహిస్తుంది. ఇనుప స్తంభాల చుట్టూ కనీసం ప్లాస్టిక్ అయినా ఏర్పాటు చేస్తున్నారా అంటే అది లేదు. సికింద్రాబాద్ నియోజకవర్గంలోని తార్నాక డివిజన్ రహదారిపై హై టెన్షన్ లైన్ కరెంటు స్తంభాల మధ్యలో టీ దుకాణం నిర్వహిస్తున్నారు. వర్షాకాలంలో ఇనుప కరెంటు స్తంభాలను తాకవద్దని ప్రచారం జరుగుతోంది కానీ ఇక్కడ రహదారి పైన కరెంటు స్తంభాల మధ్యలో కిరాయి చెల్లిస్తూ టీ పాయింట్ ను దర్జాగా నడిపిస్తున్నారు. అది కూడా జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ డివిజన్ పరిధిలో అంటే విద్యుత్ శాఖ అధికారులు, జిహెచ్ఎంసి అధికారులు అలసత్వ నిద్రలో మునిగిపోయారన్నమాట. సాక్షాత్ ఒక డిప్యూటీ మేయర్ డివిజన్ పరిధిలోనే అధికారులది ఇంత నిర్లక్ష్యం ఉంటే ఇక సాధారణ డివిజన్ లలో ఎంత అధ్వానం ఉందో పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.ప్రమాదాన్ని పొంచి ఉన్న కరెంటు లైన్, విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం,కాలం చెల్లినా తుప్పుపట్టిన విద్యుత్ స్తంభాలు వేలాడుతున్న వైర్లు తిగల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. స్తంభాల మధ్యలో టీ దుకాణం ఉండటం వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు స్పందించి ఈ టీ దుకాణాన్ని వెంటనే తొలగించాలని కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.వర్షాకాలంలో కురిసిన చిన్నపాటి గాలివానల వలన స్తంభాలు వంగిపోయి నేలకొరిగి కరెంటు సరఫరా అయ్యి ప్రమాదకరంగా మారుతుందని అంటున్నారు.చిన్న పాటి గాలివానలాకు ఎప్పుడు ఏం జరుగుతుందో అని ఇక్కడి ప్రజలు జంకుతు భయాందోళనకు గురవుతూ కాలం వెళ్లదీస్తున్నారు.కరెంటు లేక నీళ్లు రాక వనా కాలంలో దోమలకు గురై అనారోగ్యాన్నికి గురయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. తార్నాక విద్యుత్ కార్యాలయం ముందే ఇనుప స్తంభాల మధ్యల ఈ టీ పాయింట్ నిర్వహిస్తున్నారు. ఎన్నో సార్లు ఈ విసయపై విద్యుత్ శాఖ అధికారులకు స్థానిక ప్రజలు విన్నవించిన పఠించుకొనే నాధుడే లేరు.ఇప్పటికైన ప్రజా ప్రతినిధులు,విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి వెంటనే టీ దుకాణాన్ని తొలగించి ఉన్న స్తంభాల స్థానంలో కొత్త సిమెంటు స్తంభాలను ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.

# మన్సూన్ రెస్పాన్స్ టీంలు మరిన్ని ఏర్పాటు చేయండి: కార్పొరేటర్ శ్రవణ్ కుమార్

- అక్రమ నిర్మాణాలతో పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుంది
- అక్రమ నిర్మాణాలే శ్వాసగా టౌన్ ప్లానింగ్ అధికారుల డ్యూటీ



మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) వర్షాకాలంలో పెట్టాల్సిన మన్సూన్ రెస్పాన్స్ టీంలు జిహెచ్ఎంసి పరిధిలోని ప్రజలకు ఆశించిన సంఖ్య లో లేవని, క్షేత్రస్థాయిలో చాలా తక్కువ టీమ్స్ పనిచేస్తున్నాయని మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. వారికి కూడా సరైన వసతులు, ఏర్పాట్లు లేవని వెంటనే కావలసిన టీమ్స్ ని పెంచాలని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ కి కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ అనుమతులు లేకుండా ఎన్నో అక్రమ నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారులు మామూలు తీసుకొని వదిలేస్తూ అక్రమ పర్మిషన్స్ ఇవ్వడం వల్ల పర్యావరణం దెబ్బతిని, నాలాలు కబ్జా అయ్యి వర్షాకాలంలో భాగ్యనగర్ ప్రజలను మరింత ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపైన వెంటనే కమిషనర్ తగిన చర్యలు తీసుకోవాలని మరొక వినతి పత్రాన్ని సమర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్, హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ పాల్గొన్నారు.

# ఎంపీ బీబీ పాటిల్ హైకోర్టులో తేల్చుకోండి

## - బీఆర్ఎస్‌లో మరో నేతపై అనర్హత

- సుప్రీం కోర్టులో బీఆర్ఎస్ ఎంపీకి ఎదురుదెబ్బ
- తెలంగాణ హైకోర్టులోనే తేల్చుకోవాలని సూచన
- ఎంపీ పిటిషన్‌ను తోసిపుచ్చిన సర్వోన్నత న్యాయస్థానం



**న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అధికార పార్టీ బీఆర్ఎస్‌లో ప్రజాప్రతినిధులపై అనర్హత వేటుల పరంపర కొనసాగుతోంది. ఇప్పటికే కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావు ఎన్నిక చెల్లదంటూ తెలంగాణ హైకోర్టు తీర్పునివ్వగా ఇప్పుడు మరో ప్రజాప్రతినిధిపై అనర్హత విషయంలో సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బీఆర్ఎస్ ఎంపీ బీబీ పాటిల్ అనర్హత పిటిషన్‌పై హైకోర్టులోనే తేల్చుకోవాలని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే బీబీ పాటిల్ వేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు తోసిపుచ్చింది. అయితే 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీగా బీబీ పాటిల్ విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే ఎన్నికల్లో నిబంధనల ఉల్లంఘనకు పాల్పడినందున బీబీ పాటిల్ ఎంపిక చెల్లదంటూ కె. మదనమోహన్ రావు అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై రోజువారీ విచారణకు హైకోర్టు ఆదేశించింది. అయితే హైకోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ బీబీ పాటిల్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అయితే బీబీ పాటిల్ వేసిన పిటిషన్‌పై మంగళవారం రోజు సర్వోన్నత న్యాయస్థానం విచారించగా బీబీ పాటిల్ వాదనల్లో మెరిట్స్ లేనందున పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చుతూ తీర్పునిచ్చింది. ఈ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులోనే తేల్చుకోవాలని ధర్మాసనం ఎంపీకి సూచించింది. దీంతో బీబీ పాటిల్‌కు ఎదురుదెబ్బ తగిలినట్లైంది.

### తప్పుడు సమాచారంతో అధికారం అనుభవిస్తున్నారు..

తెలంగాణలో చాలామంది రాజకీయ నాయకులు తప్పుడు సమాచారంతో నామినేషన్లు వేసి ఎన్నికల్లో గెలుపొందిన తరువాత అధికారం చేతిలోకి రాగానే ఏదైనా చేయొచ్చు అంటూ తప్పుడు సమాచారాన్ని పొందపరుస్తున్నారు. అయితే కొంతమంది దానిని అడ్డుకోవడంతో వీళ్ళ బండారం బయటపడుతుంది కానీ పదవి అధికారాన్ని అనుభవించిన తర్వాత తీర్పురావడమే బాధాకరం ఇలాంటి కేసులపై కోర్టులు తక్షణమే స్పందించి ఆరు నెలల లోపు తీర్పు ఇస్తే తప్పుడు సమాచారంతో గెలుపొందిన అనర్హులకు అధికారం అనుభవించకుండా ఉంటుందని ప్రజలు కోరుతున్నారు.

# రెబల్ స్టార్‌గా మారిన రాములమ్మ

- ఆ బాధే కారణమా.. లేదా ఇంకేదైనా ఉందా.?
- చర్చనీయాశంగా విజయశాంతి తీరు
- బీజేపీలో రెబల్ స్టార్‌గా మారారంటూ చర్చ
- మణిపుర్ అల్లర్లపై ఘాటైన ట్వీట్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్రంలోని ప్రధాన పార్టీల్లో ఎప్పటికప్పుడు సమీకరణాలు పూర్తిగా మారిపోతున్నాయి. అందులో ప్రధానంగా బీజేపీ పరిస్థితి చాలా మారిపోతోంది. ఇప్పటికే రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బండి సంజయ్ కుమార్‌ను తప్పించి కేంద్రమంత్రి కిషన్ కుమార్ రెడ్డికి పార్టీ పగ్గాలు అప్పజెప్పారు. బయట పార్టీల నుంచి వచ్చిన వారికి కీలక పదవులు అప్పజెప్పారు. అందులో భాగంగా ఈటల రాజేందర్‌కు ఎన్నికల కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు అప్పజెప్పగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని జాతీయ కార్యవర్గ సభ్యునిగా నియమించింది. అయితే మిగతావారికి మాత్రం ఎలాంటి పదవులు ఇవ్వలేదు. దీంతో కొంత మంది పరోక్షంగా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. అందులో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు కాగా మరొకరు విజయశాంతి. చాలా రోజులుగా విజయశాంతి పార్టీ నాయకత్వంపై గుర్రుగా ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి. గతంలో కూడా తనను పార్టీ నాయకత్వం పక్కకు పెట్టటంపై బహిరంగంగానే కామెంట్లు చేసింది రాములమ్మ. కాగా ఇప్పుడు కూడా రెబల్ స్టార్‌గా మారుతోంది. అందుకు ఆమె చేస్తున్న ట్వీట్లే నిదర్శనం అంటూ చర్చలు సాగుతున్నాయి.తాజాగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న విజయశాంతి అందులో నుంచి మధ్యలోనే వెళ్లిపోయారు. కాగా అందుకు కారణాన్ని కూడా బహిరంగంగానే సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఆ కార్యక్రమంలో.. తెలంగాణ ఉద్యమాన్ని తీవ్ర స్థాయిలో ఖండించిన మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ఉండటం వల్లే తాను మధ్యలోనే వచ్చేసినట్టుగా చెప్పుకొచ్చారు. అలాంటి వ్యక్తులు ఎక్కడున్నా తాను అక్కడ ఉండేందుకు అసౌకర్యంగా ఫీలవుతానంటూ పేర్కొన్నారు. అయితే ఎవ్వరికీ బయపడకుండా తాను అనుకున్నది ఎవరికి నచ్చుతుంది ఎవరికి నచ్చదు అని ఆలోచిస్తూ కూర్చోకుండా అనుకున్నది అనుకున్నట్టు ముఖం మీదే చెప్పేయటం రాములమ్మకు ముందు నుంచీ అలవాటే.ఈ క్రమంలోనే విజయశాంతి సోషల్ మీడియా వేదికగా మణిపుర్ ఘటనలపై స్పందించారు. బీజేపీ ప్రభుత్వమే ఉన్న మణిపుర్‌లో జరుగుతున్న మారణఖాండపై బీజేపీ నేతలు ఎవ్వరూ స్పందించకపోగా విజయశాంతి మాత్రం తాను ఉన్న పార్టీకి చెందిన ప్రభుత్వంపైనే కీలక కామెంట్లు చేశారు. మణిపుర్‌లో జరుగుతున్న సంఘటనలు యావత్ దేశాన్ని తీవ్ర వేదనకు గురిచేస్తున్నాయని.. సభ్యసమాజం సిగ్గుతో బాధపడుతుందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మహిళ విషయంలోని నేరస్థులను ఉరి తీసి శిక్షించాలని డిమాండ్ కూడా చేశారు. అదే విధంగా బెంగాల్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ ఇలా ఎక్కడైనా, ఎప్పుడైనా నేరస్థులు చేసే దుర్మార్గాలు హేయమైనవిగానే భావిస్తున్నానని తీవ్ర చర్యలు ఉండి తీరాలని విశ్వసిస్తున్నానని చెప్పుకొచ్చారు. దీంతో విజయశాంతి స్వరం రోజురోజుకు మారుతోందని బీజేపీలో రాములమ్మ రెబర్ స్టార్‌గా తయారవుతున్నారన్న ప్రచారం సాగుతోంది. ఇంకొందరైతే ఏకంగా ఆమె పార్టీ మారనున్నట్టు కూడా చెప్తున్నారు.ఇదిలా ఉంటే మణిపుర్ ఘటనలపై కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర ప్రస్తుత అధ్యక్షుడు కిషన్ రెడ్డిని ఇటీవల ఓ జర్నలిస్టు ప్రశ్నించగా సమాధానం చెప్పకుండా దాటేయంటమే కాకుండా అసహనంతో అతని చేతిలోని మైకును తోసేయటం గమనార్హం. కాగా మిగతా కీలక నేతలు కూడా ఈ అంశంపై స్పందించినట్టు కనిపించలేదు. కాగా ఇలాంటి విషయంపై విజయశాంతి ధైర్యంగా తన గొంతు వినిపించటం వెనుక మహిళకు జరిగిన అవమానంపై తనకు కలిగిన బాధేనా లేక ఇంకేదైన కారణం ఉందా అన్నది తెలియాల్సి ఉంది.

# బీసి రాగం ఎత్తుకున్న కాంగ్రెస్ - బీఆర్ఎస్

# మరి లాభపడే వారెవరు.?

- దూకుడు మీదున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ - గెలుపే లక్ష్యంగా వ్యూహ ప్రతి వ్యూహాలతో ప్రణాళికలతో కాంగ్రెస్ హడావిడి
- బీసి ఓటర్లే లక్ష్యంగా పావులు కదుపుతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు - బీసి సంఘాలతో చర్చించి బీసి డిక్లరేషన్ ప్రకటించే యోచనలో కాంగ్రెస్ పార్టీ
- బీసి రాగంతో లాభపడే వారెవరు.? - టికెట్ల కెటాయింపులో బీసిలకు అధిక ప్రాధాన్యం ఇచ్చే యోచనలో కాంగ్రెస్ నాయకత్వం
- కాంగ్రెస్ దూకుడుకు కళ్ళేం వేసే వ్యూహంలో గులాబి పార్టీ తలమునకలు






**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ యమ దూకుడు ప్రదర్శిస్తుంది. కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన హస్తం పార్టీ అదే ఫలితాన్ని తెలంగాణలో కూడా రిపీట్ చేయాలని పట్టుదలగా ఉంది. అందుకు తగ్గట్టుగానే వ్యూహాలు, ప్రణాళికలతో కాంగ్రెస్ తెగ హడావిడి చేస్తోంది. ఇప్పటికే పార్టీలో ఎన్నికల లక్ష్యంగా ఆయా నేతలపై కీలక బాధ్యతలు భుజాన వేసింది. ఇక ఇప్పుడు అభ్యర్థుల విషయంలో కసరత్తులు ప్రారంభించింది. ఈసారి కాంగ్రెస్ పార్టీ పక్కా ప్రణాళికతో అభ్యర్థుల ఎంపిక చేయబోతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా బీసీ ఓటర్లే లక్ష్యంగా కాంగ్రెస్ పావులు కదుపుతున్నట్లు సమాచారం. త్వరలో బీసీ సంఘాలతో బహిరంగ సభలు ఏర్పాటు చేసి బీసీ డిక్లరేషన్ ప్రకటించాలని హస్తం పార్టీ భావిస్తోంది. అయితే కాంగ్రెస్ బీసీ స్లోగాన్ ఎంచుకుంటే తమకు తిప్పలు తప్పవని బావించిన అధికార బీఆర్ఎస్ కూడా బీసీలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇప్పటికే బీసీ నేతలతో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ భేటీ అయి పలు అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. దీంతో అటు అధికార బీఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ రెండు పార్టీలు కూడా బీసీ ఎజెండాతో ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ కంటే ముందే అభ్యర్థుల ప్రకటన చేయాలని భావిస్తున్న కాంగ్రెస్ ఈసారి సీట్ల పంపకాలలో బీసీలకు అధిక ప్రధాన్యం ఇవ్వబోతున్నాట్లు ఇప్పటికే సాంకేతాలిచ్చింది ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం దాదాపు ముప్పై సీట్ల మేర బీసీలకు కేటాయించాలని కాంగ్రెస్ భావిస్తున్నాట్లు సమాచారం. ఇదే కనుక జరిగితే బీఆర్ఎస్ కు తిప్పలు తప్పవని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ ఎన్నికల్లో బీసీ ఓటర్ల ప్రభావం గట్టిగా ఉండనున్న ప్రరిస్థితుల్లో కాంగ్రెస్ ఆ స్థాయిలో బీసీలకు సీట్లు కేటాయిస్తే ఓటర్ల దృష్టి కాంగ్రెస్ పై పడే అవకాశం ఉంది. దీంతో హస్తం పార్టీ వ్యూహానికి బీఆర్ఎస్ ఒక్కసారిగా ఆలోచనలో పడినట్లు సమాచారం. ఎందుకంటే అధికార బీఆర్ఎస్ కూడా ఆ స్థాయిలో బీసీలకు సీట్లు కేటాయిస్తే ఇతరుల నుంచి తిరుగుబాటు చెలరేగే అవకాశం ఉంది. మరి బీసీ రాగంతో హస్తం పార్టీ దూకుడు ప్రదర్శిస్తుంటే అధికార బీఆర్ఎస్ కాంగ్రెస్ వ్యూహాలకు ఎలా చెక్ పెడుతుందో చూడాలి

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588